ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

విశాఖపట్నం

జిల్లా వార్తలు

గురువారం 10 జూలై 2025





అప్పన్న ప్రచార రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణను ప్రారంభిస్తున్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు. చిత్రంలో ఎంపీలు శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు ఉన్నారు.

గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

జనసంద్రంగా మారిన రహదారులు

రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది రాక

- తొలిపావంచా వద్ద స్వామి వారి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు
- పాల్గొన్న ఎంపీలు ఎం.భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు

మరిన్ని వార్తలు, ఫొటోలు 8వ పేజీలో



అడవివరం జంక్షన్ వద్ద స్వామివారి రథం, గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్త జనం

గిరి ప్రదక్షిణలో భక్తులు



విశాఖపట్నం, సింహాచలం, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

సింహ'గిరి ప్రదక్షిణ'కు భక్త జనసంద్రం పోటెత్తింది. రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. ఎటు చూసినా భక్తులే. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా మండే ఎండలో కాళ్లకు చెప్పులు లేకుండా హరి నామ స్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. ఏటా వరుణుడు కరుణించి కాసింత ఉపశమనం కలిగించేవాడు. కానీ ఈసారి సూరీడు చురచురలాడాడు. మధ్యాహ్నం గిరి ప్రదక్షిణ ప్రారంభించే సమయానికి చాలామందికి చెమటలు పట్టేశాయి. కాళ్లు బొబ్బలెక్కిపోయాయి. అయినా వెనకడుగు వేయలేదు. సాయంత్రం కాసింత చల్ల గాలి వీయడంతో భక్తులు హుషారుగా నడక కొనసాగించారు.

ఏటా మాదిరిగానే బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు కొండదిగువన తొలిపావంచా వద్ద స్వామివారి పుష్పతేరు (ప్రచార రథం)కు ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు జెండా ఊపి సింహగిరి ప్రదక్షిణను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు) పాల్గొన్నారు. ఉదయం 9.00 గంటల నుంచే కొందరు గిరిప్రదక్షిణను ఆరంభించగా, మరికొందరు స్వామివారి రథాన్ని అనుసరించారు. తొలి పావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి అడవివరం, శ్రీకృష్ణాపురం, హనుమంతవాక జంక్షన్, విశాలాక్షి నగర్, తెన్నేటి పార్కు, అప్పుఘర్, ఎంవీపీ కాలనీ, ఇసుకతోట, హెచ్‌బీ కాలనీ, సీతమ్మధార, నరసింహనగర్, కైలాసపురం, మాధవధార, ఎన్ఎస్‌టీఎల్, గోపాలపట్నం, శ్రీనివాసనగర్ మీదుగా తిరిగి తొలి పావంచాకు చేరుకొని ప్రదక్షిణ ముగించారు. ఆ తరువాత కొందరు కొండపైకి వెళ్లి స్వామిని దర్శించుకోగా, మరికొందరు తొలిపావంచా నుంచి వెనుతిరిగారు. గిరి ప్రదక్షిణకు ఈసారి అధికారులు ఊహించినట్టుగానే భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి మొక్కులు తీర్చుకునేందుకు క్యూకట్టారు. స్వచ్ఛంద సంస్థలకు ఆంక్షలు పెట్టకుండా సేవలు అందించేందుకు అవకాశం కల్పించడంతో వారు గిరి ప్రదక్షిణ మార్గంలో ఎక్కడికక్కడ శిబిరాలు ఏర్పాటుచేసి భక్తులకు ... మిగతా 6వ పేజీలో

గొప్ప అనుభూతి



ఏడాదికి ఒకసారి కొండ చుట్టూ తిరిగి వెళ్లి అప్పన్న స్వామిని దర్శించుకుంటే గొప్ప అనుభూతి కలుగుతుంది. ఈ దర్శనం తరువాత మనసు ఎంతో నిబ్బరంగా ఉంటుంది. స్వామి దర్శనం అనంతరం వేయి ఏనుగుల బలం వచ్చినట్టు అనిపిస్తుంది. అందుకే గడిచిన ఆరేళ్లుగా గిరి ప్రదక్షిణ తరువాత స్వామిని దర్శనం చేసుకుని వెళుతుంటా. స్వామి నాకు అవకాశం కల్పించినంత వరకూ వస్తూనే ఉంటాను.

- వై.ప్రకాష్‌బాబు, శ్రీకాకుళం

బటర్‌ఫ్లై పార్కు స్థలం బదలాయింపుపై స్టే

ప్రైవేటు వ్యక్తులతో పరస్పర మార్పిడిపై హైకోర్టు ధర్మాసనం అభ్యంతరం

- పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ప్రొసీడింగ్స్ అమలు నిలిపివేత
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కమిషనర్లు, జిల్లా కలెక్టర్‌కు నోటీసులు



ఆరో వార్డు ఎంఎస్ఆర్ లేఅవుట్‌లోని బటర్‌ఫ్లై పార్కు

విశాఖపట్నం, అమరావతి, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

జీవీఎంసీ పరిధిలోని బటర్‌ఫ్లై పార్కుకు చెందిన కొంత భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి, వారి స్థలాన్ని నగర పాలక సంస్థ తీసుకొనేందుకు అనుమతిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌పై బుధవారం హైకోర్టు స్టే విధించింది. ఇదే భూమిని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించకూడదని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఒకసారి నిర్ణయం తీసుకుందని గుర్తుచేసింది. తిరిగి అదే ప్రైవేటు వ్యక్తులకు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధపడడంపై అభ్యంతరం తెలిపింది. భూమార్పిడికి సంబంధించి పురపాలక శాఖ నియమించిన కమిటీ ఇచ్చిన నివేదిక సైతం అస్పష్టంగా ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో భూ మార్పిడికి అనుమతిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌పై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కమిషనర్లు, జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను నాలుగు నెలలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది.

జీవీఎంసీ పరిధిలోని ఆరో వార్డు ఎంఎస్ఆర్ లేఅవుట్‌లోని బటర్‌ఫ్లై పార్కుకు చెందిన కొంత భూమిని ప్రైవేటు వ్యక్తులు ... మిగతా 6వ పేజీలో

పోర్లుపాలెం రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే

- పోలీస్ విభాగాన్ని కోరాలని నిర్ణయించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ శాఖల్లో కలకలం
- రోడ్డు విస్తరణను నిలిపివేసేందుకు నిర్ణయం?
- అందుకు అనుగుణంగా చర్యలు



కూటమి నేత మాస్టర్ ప్లాన్

ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురించిన కథనం

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

జోన్-8 పరిధి బీఆర్‌టీఎస్ రోడ్డు నాయుడుతోట జంక్షన్ నుంచి పోర్లుపాలెం వరకూ ఆంధ్రా సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే చేయాల్సిందిగా పోలీసులను కోరాలని జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధి కారులు నిర్ణయించారు.

నాయుడుతోట-పోర్లుపాలెం రోడ్డు ప్రస్తుతం సుమారు 40 అడుగులు వెడల్పున ఉండగా, దీనిని వంద అడుగులకు విస్తరించేందుకు అధికారులు నిర్ణయించడం, రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ (ఆర్‌డీపీ) ... మిగతా 6వ పేజీలో

జడ్పీ చైర్‌పర్సన్‌కు షాక్

స్వపక్షంలోనే తిరుగుబాటు

- సర్వసభ్య సమావేశానికి 22 మంది వైసీపీ సభ్యులు గైర్హాజరు
- రెండు రోజుల కిందట అనకాపల్లిలో రహస్య సమావేశం
- అవిశ్వాసం పెట్టేందుకు నిర్ణయం
- సెప్టెంబరు 24 తరువాత నోటీస్?

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర (వైసీపీ)పై సొంత పార్టీ సభ్యులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఆమెపై అవిశ్వాసం పెట్టేందుకు యోచిస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి 22 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. వివరాలిలా ఉన్నాయి.



జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

చైర్‌పర్సన్ తీరుపై అసంతృప్తితో 16 మంది జడ్పీటీసీ సభ్యులు ఈనెల ఆరో తేదీన అనకాపల్లిలోని ఒక హోటల్‌లో సమావేశమయ్యారు. సుభద్రకు ప్రత్యామ్నాయంగా జి.మాడుగుల జడ్పీటీసీ సభ్యురాలు మత్స్యరాస వెంకటలక్ష్మిని జడ్పీ చైర్‌పర్సన్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కొందరు సభ్యులు అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీలో అంతర్గతంగా చర్చించుకుని సమస్య పరిష్కరించుకుందామని, బుధవారం నాటి జడ్పీ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని అధిష్ఠానం ఆదేశించింది. పార్టీలో తిరుగుబాటు మంచిది కాదని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ హెచ్చరించారు. ఈనెల 13వ తేదీన సభ్యులతో తాను మాట్లాడతానని, జడ్పీ సర్వసభ్య సమావేశానికి వెళ్లాలని ఆయన సూచించారు. అయినప్పటికీ బుధవారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశానికి 22 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. వైసీపీ సభ్యులు 15 మంది (చైర్‌పర్సన్ సహా) మాత్రమే హాజరయ్యారు. జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు, సర్వసభ్య సమావేశం బుధవారమే నిర్వహించడంపై వారం క్రితం పార్టీ ఫ్లోర్ లీడరు, పరవాడ జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు అభ్యంతరం తెలుపుతూ వైసీపీ జడ్పీటీసీ సభ్యుల వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు పెట్టగా అందరూ మద్దతు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బొత్స సత్యనారాయణ...పరవాడ జడ్పీటీసీ సభ్యుడు సన్యాసిరాజును పిలిచి మాట్లాడారు. అయినప్పటికీ బుధవారం ఉదయం తొలుత స్టాండింగ్ కమిటీ సమావేశంలో సన్యాసిరాజు లేచి నిరసన వ్యక్తంచేశారు. ఒకేరోజు రెండు సమావేశాలు నిర్వహణతో అన్ని సమస్యలపై చర్చించలేమని చెప్పారు. కాగా జడ్పీ ... మిగతా 6వ పేజీలో



అఖిల భారత సమ్మెలో భాగంగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు

కదంతొక్కిన కార్మికులు

- దేశవ్యాప్త సమ్మె విజయవంతం
- కేంద్రం ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

కేంద్రం ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె విశాఖపట్నంలో విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో అసంఘటిత కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొండపర్తిలోని రైల్వే డీఆర్ఎం కార్యాలయం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ ... మిగతా 6వ పేజీలో

నేడు మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

- జిల్లాలోని 1388 పాఠశాలల్లో నిర్వహణ
- విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్ పోటీలు

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

ప్రభుత్వం వినూత్నంగా రూపొందించిన మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు గురువారం జిల్లాలోని 1,388 పాఠశాలల్లో నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. జిల్లాలో 595 ప్రభుత్వ, 793 ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 70,031 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 3,33,164 మంది... మొత్తం 4,03,195 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు హాజరుకానున్నారు.ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానున్న కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకూ కొనసాగుతాయి. తొలుత తరగతి గదిలో విద్యార్థులు, తల్లిదండ్రులతో టీచర్ సమావేశం అవుతారు. ఆ తరువాత మొత్తం విద్యార్థులతో సమావేశం నిర్వహిస్తారు. ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ముఖ్య అతిథిగా వచ్చే అధికారుల ప్రసంగాలు ఉంటాయి. పాఠశాలల అభివృద్ధికి సాయపడే దాతలకు సత్కరిస్తారు. అనంతరం తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు. అందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేస్తున్నారు. కాగా మెగా పేరెంట్, టీచర్ సమావేశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని డీఈవో ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. సమావేశాల నిర్వహణకు ఎంఈవోల ఆధ్వర్యంలో పలువురితో కమిటీలు వేశామని, అధికారుల తమ పరిధిలో పాఠశాలలు తనిఖీ చేస్తారన్నారు.


కైలాసగిరి కూడలిలో స్వామివారి రథం


గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు


భక్తులకు వైద్య సేవలందిస్తున్న లోటస్ ఆసుపత్రి వైద్యులు

భక్త జన సందడి

- గిరి ప్రదక్షిణకు పోటెత్తిన జనం
- కిటకిటలాడిన రహదారులు
- ఎక్కడికక్కడే స్వచ్ఛంద సంస్థల సేవలు

విశాలాక్షినగర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) :జీవీఎంసీ 9వ వార్డు పరిధిలోని హనుమంతవాక నుంచి విశాలాక్షినగర్ మీదుగా జోడుగుళ్లపాలెం, తెన్నేటీపార్కు, అప్పూఘర్ వరకు రహదారులు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల గోవింద నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. మధ్యాహ్నం 12 గంటల మందకొడిగా సాగిన గిరి ప్రదక్షిణ మూడు గంటల నుంచి జోరందుకుంది. హనుమంతవాకకు స్వామివారి రథం సమీపించిన నుంచి భక్తులు రథం వెనుక గోవింద నామం స్మరిస్తూ, స్వామివారికి నమస్కారాలు చేసుకుంటూ రథం వెనుక పరుగు తీశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ స్వచ్ఛంద సంస్థలు అందించాయి. పలు ఆస్పత్రుల యాజమాన్యాలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశాయి. బయో టాయిలెట్లకు జీవీఎంసీ సిబ్బంది వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించారు. అలాగే పలు ఎన్‌జీఓలు, వ్యాపార సంస్థలు ప్రసాద వితరణ చేపట్టారు. క్రెడాయి విశాఖ శాఖ సభ్యులు భక్తుల కోసం మజ్జిగ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో క్రెడాయి కార్యవర్గ సభ్యులు వి. ధర్మేంద్ర, అశోక్ కుమార్, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఏర్పాట్లను జెడ్పీ కనకమహాలక్ష్మి పర్యవేక్షించారు.


అడవివరం జంక్షన్ వద్ద రథంతో పాటు నడుస్తున్న భక్తులు

భక్తులకు ఇబ్బందులు

భక్తులకు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారు. కొండదిగువన ఏర్పాటు చేసిన ఆర్‌టీసీ బస్సుల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యారు. కొబ్బరికాయలు కొట్టే తొలిపావంచా నుంచి భక్తులు వచ్చే మార్గానికి అడ్డంకిగా అన్ని బస్సులను నిలిపివేయడంతో పాటు భక్తులు చాలా ఇబ్బంది పడ్డారు. అలాగే పుష్ప రథం బయలుదేరిన తరువాత అడివివరం నుంచి ఇటు గోశాల కూడలి వైపు నుంచి వచ్చేవారు ఒక్కసారిగా తొలిపావంచా వద్దకు చేరుకుని క్యూ పాటించకుండా ఇష్టానుసారంగా వెళ్లేందుకు ప్రయత్నించారు. వాళ్లను నియంత్రించడంలో పోలీసులు చాలావరకు విఫలమయ్యారు.


చందనపు ముద్దలో సుగంధ ద్రవ్యాలను మిళితం చేస్తున్న ఆలయ వైదికులు

చందనంలో సుగంధ ద్రవ్యాల మిళితం

వరాహలక్ష్మీనృసింహస్వామికి తుది విడత సమర్పించనున్న చందనంలో ఆలయ వైదికులు బుధవారం సుగంధ ద్రవ్యాలను మిళితం చేశారు. గురువారం వేకువజామున సుప్రభాతసేవ అనంతరం నాలుగో విడతగా స్వామివారికి మూడు మణుగుల (సుమారు 125 కిలోలు) చందనపు ముద్దను సమర్పించనున్నారు. ఈమేరకు ఆలయ నాలుగో తరగతి సిబ్బంది అరగదీసిన చందనంలో పురోహితుడు కరి సీతారామాచార్యులు పలు రకాల సుగంధ ద్రవ్యాల చూర్ణాలను మిళితం చేశారు. కాగా తుది విడత చందనం సమర్పణ పురస్కరించుకుని గురువారం పలు ఆర్జిత సేవలను రద్దు చేసినట్టు అధికారులు ప్రకటించారు.

గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

... 5వ పేజీ తరువాయి

ఫలహారాలు, పండ్లు, పానీయాలు అందించారు. ఎవరికీ ఆకలి దప్పిక లేకుండా చేశారు. కాళ్ల నొప్పులతో మార్గం మధ్యంలో కూలబడిపోయిన వారికి సత్యసాయి సేవా సంస్థ సభ్యులు ఆప్యాయంగా ఆయుర్వేద తైలం రాసి, మసాజ్ చేసి పునరుత్తేజం కల్పించారు.

ఏఐ సాయంతో భక్తుల సంఖ్య లెక్కింపు

ఏటా గిరి ప్రదక్షిణకు ఎంత మంది భక్తులు వచ్చారనేది ఒక అంచనాగా చెప్పేవారు. గత ఏడాది నాలుగు లక్షల మంది పాల్గొనగా ఈసారి ఐదు లక్షల మంది వస్తారని భావించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. బందోబస్తు, భక్తుల భద్రత కోణంలో గిరి ప్రదక్షిణ మార్గం 32 కి.మీ. పొడవునా ఈసారి సీసీ కెమెరాలు పెట్టారు. ముఖ్యమైన జంక్షన్లలో కొన్నింటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. మనుషుల ముఖాలను గుర్తు పట్టే విధంగా చేశారు. దాంతో గిరి ప్రదక్షిణలో ఎంత మంది పాల్గొన్నారనేది కచ్చితంగా తెలుసుకునే అవకాశం ఏర్పడింది. పోలీసులు, జీవీఎంసీ అధికారులు కలిసి ఈ వ్యవస్థను ఏర్పాటుచేశారు.

ట్రాఫిక్ జామ్

గిరి ప్రదక్షిణకు ఇబ్బందులు లేకుండా పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. అయితే శివారు ప్రాంతాలతో పాటు సాయంత్రం నుంచి జాతీయ రహదారి పైనా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేపగుంట జంక్షన్ పద్మవ్యూహంగా మారిపోయింది. హనుమంతవాక జంక్షన్, వెంకోజీపాలెం, ఎన్‌ఏడీ జంక్షన్‌లలో కూడా వాహన చోదకులు ఇబ్బందిపడ్డారు.

ఎన్ని పనులు ఉన్నా...

- వెలువల వీర వెంకటరమణ, అన్నవరం



గడిచిన ఆరేళ్లుగా గిరి ప్రదక్షిణకు వస్తున్నా. తొలిసారి వచ్చినప్పుడు స్వామికి నా కష్టాన్ని చెప్పుకున్నా. నా మొర విన్న స్వామి దాని నుంచి నన్ను గట్టెక్కించారు. అప్పటి నుంచి స్వామిని బలంగా విశ్వసించడం మొదలు పెట్టాను. అందుకే ఎన్ని పనులు ఉన్నా ఏటా గిరి ప్రదక్షిణకు వస్తుంటాను.

బటర్‌ఫ్లై పార్కు స్థలం బదలాయింపుపై స్టే

... 5వ పేజీ తరువాయి

పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావుకు ఇచ్చి, వారి స్థలాన్ని జీవీఎంసీ తీసుకొనేందుకు అనుమతిస్తూ ఈఏడాది మే 13న పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ జనసేన కార్పొరేటర్ పీవీఎల్ఎన్ మూర్తియాదవ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిల్ బుధవారం విచారణకు రాగా సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ...పార్కు స్థలాన్ని ఇతర అవసరాల కోసం వినియోగించడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమన్నారు. పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులతో పరస్పర మార్పిడి చేసుకొనే నిర్ణయాన్ని అధికారులు గతంలో వెనక్కి తీసుకున్నారన్నారు. తాజాగా భూమార్పిడికి అనుమతిస్తూ మే 13న పురపాలక శాఖ ప్రొసీడింగ్స్ ఇచ్చిందన్నారు. అందులో ఎలాంటి కారణాలు పేర్కొనలేదన్నారు. ప్రైవేటు వ్యక్తులకు మేలు చేసేలా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు.

పొర్లుపాలెం రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే

... 5వ పేజీ తరువాయి

చేయడంపై 'కూటమి నేత మాస్టర్ ప్లాన్' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది. అవసరం లేకపోయినప్పటికీ అస్మదీయులైన వారికి టీడీఆర్‌లను ఇచ్చేందుకు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు దిద్దుబాటు చర్యలపై దృష్టిసారించారు. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన 20 రహదారుల్లో అత్యవసరంగా విస్తరించాల్సిన వాటిని పక్కనపెట్టి గంటకు పది వాహనాలు మించి తిరగని రోడ్డును ఆగమేఘాల మీద విస్తరించాల్సిన అవసరం ఏమొచ్చింది?, రైల్వే ట్రాక్ కారణంగా రోడ్డు డెడ్ ఎండ్ అవుతున్నందున భవిష్యత్తులో అటువైపు నివాసాలుగానీ, పరిశ్రమలుగానీ వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా ఎందుకు విస్తరించాలని నిర్ణయించారు?...వంటి ప్రశ్నలకు టౌన్‌ప్లానింగ్ అధికారుల వద్ద సమాధానం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఆ రోడ్డును విస్తరణ జాబితాలో చేర్చాల్సి వచ్చిందని చెబుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పడానికి సాహసించలేకపోతున్నారు. అయితే రోడ్డు విస్తరణకు ఆర్‌డీపీ ఇప్పటికే పూర్తయినా ఇంకా ఆమోదం పొందలేదని, నంబర్ కూడా జారీకాలేదు కాబట్టి, ప్రతిపాదనను ఇప్పుడు నిలిపివేసేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో తమ తప్పులేకుండా రోడ్డు విస్తరణను నిలిపేసేందుకు వీలుగా ఆ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలో ఉంది?, గంటకు ఎన్నివాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి?, భవిష్యత్తులో ట్రాఫిక్ ఏ స్థాయిలో పెరిగే అవకాశం ఉందనే విషయాలను తెలుసుకునేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సర్వే చేయాలంటూ ట్రాఫిక్ పోలీసులను కోరాలని టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు. రెండు, మూడు రోజుల్లో ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాయనున్నట్టు జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు.

కదంతొక్కిన కార్మికులు

... 5వ పేజీ తరువాయి

శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆటో, మోటార్, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, కనీస పెన్షన్ రూ.9,500 ఇవ్వాలన్నారు. సమ్మెకు సీపీఎం, సీపీఐ, ఇతర వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

జడ్పీ చైర్‌పర్సన్‌కు షాక్

... 5వ పేజీ తరువాయి

చైర్‌పర్సన్ సుభద్ర వ్యవహారశైలితోనే ఆమెపై తిరుగుబాటు చేయాల్సి వచ్చిందని సభ్యులు చెబుతున్నారు. జడ్పీ సమావేశ మందిరం బయట రోలుగుంట జడ్పీటీసీ సభ్యురాలు పోతుల రమణమ్మ 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 20 శాతం చైర్‌పర్సన్ తనకు నచ్చిన వారికి కేటాయిస్తున్నారని, అయితే ఈ విషయం తమకు కనీసం చెప్పడం లేదని ఆరోపించారు. జిల్లాకు సాధారణ నిధులు ఏమేరకు విడుదలయ్యాయి?, వాటిలో ఏఏ పద్దుల కింద ఎంత ఖర్చుచేశారు అనే వివరాలు రహస్యంగా ఉంచుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జడ్పీ కార్యాలయంలో సమావేశాలకు వచ్చే మహిళా సభ్యులకు కనీసం శుభ్రమైన మరుగుదొడ్లు కూడా లేవన్నారు. జడ్పీటీసీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి ఈ ఏడాది సెప్టెంబరు 24 నాటికి నాలుగు సంవత్సరాలవుతోందని, తమకు కనీస మర్యాద, గౌరవం లేవని మునగపాక జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ ఆరోపించారు. సెప్టెంబరు 24వ తేదీ తరువాత అవిశ్వాసం ప్రతిపాదిస్తామన్నారు. బుధవారం సమావేశానికి మైదాన ప్రాంతంలో 18 మంది, ఏజెన్సీలో నలుగురు హాజరుకాలేదు. వారిలో ఇద్దరు వైస్ చైర్మన్లు బీవీ సత్యవతి, సుంకరి గిరిబాబు ఉన్నారు. కాగా విశాఖ జిల్లాలో 39 మంది జడ్పీటీసీ సభ్యులు ఉండగా ఇద్దరు మృతిచెందారు. మరొకరు రాజీనామా చేశారు. చైర్‌పర్సన్‌ను మినహాయిస్తే ప్రస్తుతం 35 మంది సభ్యులు ఉన్నారు. అందులో టీడీపీ, సీపీఎంలకు ఒక్కొక్క సభ్యుడు ఉన్నారు. అవిశ్వాసం ప్రతిపాదించాలంటే 21 మంది సభ్యుల మద్దతు ఉండాలి.

'మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి'

అల్లిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లో బస్తర్ ఐ.జి .సుందర్ రాజ్ మావోయిస్టులను ఉద్దేశించి 'లొంగిపొండి లేకుంటే చంపేస్తామ'ని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టు పార్టీలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల వేదిక నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న హత్యాకాండను ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాత్రపల్లి చంద్రశేఖర్, ఎం.లక్ష్మి, అత్తిలి విమల, లలిత, పద్మ, కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

అప్పన్న ఆలయంలో ఢిల్లీ విజయోత్సవం

సింహాచలం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీ నవాబుతో ఆయన కొలువులోనే వాదించి భగవద్రామానుజాచార్యులు విజయాన్ని సాధించినందుకు గుర్తుగా ఏటా ఆషాఢ మాస పూర్ణిమ నాడు ఢిల్లీ విజయోత్సవం నిర్వహించడం ఆచారంగా వస్తోంది. ఈమేరకు గురువారం అప్పన్న ఆలయంలో ఉత్సవం నిర్వహణకు అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆలయ హంసమూలన ఉన్న రామానుజాచార్యుల విగ్రహం వద్ద వేడుక జరపనున్నారు.

భీమిలిలో సౌమ్యగిరి ప్రదక్షిణ

భీమునిపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి సౌమ్యగిరి ప్రదక్షిణ గురువారం జరగనున్నట్టు ఆలయ ప్రధానార్చకుడు రొంపిచెర్ల సింగరాచార్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు కొండ దిగువన తొలిపావంచా వద్ద గిరి పూజతో ఉత్సవం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం కొండ వెనుక భాగంలో ఉన్న ఉగ్రనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించి గిరి ప్రదక్షిణ తిరిగి ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం జగన్నాథుని ఆలయంలో ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

మెగా పేరెంట్, టీచర్ సమావేశం

భీమునిపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం జరగనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్టు ఆయన చెప్పారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

సాగర్‌నగర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఆదిభట్లనగర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్ త్రీ ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైఎల్‌పీ లేఅవుట్, ముసలయ్యపాలెం, గుడ్లవానిపాలెం, ఓషన్ డ్రైవ్ లేఅవుట్, శాంతి నికేతన్ లేఅవుట్, సుభాష్‌నగర్ ప్రాంతాలకు సరఫరా ఉండదని వినియోగదారులు గమనించాలని సూచించారు.

ఎండాడ : ఏబీనగర్ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఎండాడ దసపల్లా లేఅవుట్, రాజీవ్‌నగర్, ముబారక్ కాలనీ, గొల్లల ఎండాడ, వైఎల్‌పీ లేఅవుట్ ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

కొమ్మాది, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : పీఎంపాలెం ఆఖరి బస్టాప్ వద్ద ఉన్న షిర్డీ సాయి ఆలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తెలిపారు.బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఉదయం 6 గంటల నుంచి బాబాకు ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన, సాయంత్రం నగర సంకీర్తన ఉంటాయని చెప్పారు.

కైలాసగిరి కూడలిలో..

విశాలాక్షినగర్ : జీవీఎంసీ 9వ వార్డులోని కైలాసగిరి కూడలిలో ఉన్న సద్గురు సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు రుద్రరాజు రమేశ్ తెలిపారు. పూజల అనంతరం అన్నసమారాధన ఉంటుందన్నారు.

సచివాలయానికి కంప్యూటర్ వితరణ

భీమునిపట్నం (రూరల్), జూలై 9 (ఆంధ్రజ్యోతి) : చిప్పాడ గ్రామ సచివాలయానికి దివీస్ కంపెనీ కంప్యూటరు, ప్రింటరును వితరణగా అందించింది. సుమారు రూ.71,500 విలువ చేసే వీటిని ఆ గ్రామ పెద్దల సమక్షంలో కార్యదర్శి రామారావుకు దివీస్ కంపెనీ సీఎస్ఆర్ ప్రతినిధి శ్రీనివాస్ బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధి కె. నరసింహ, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆనందరాజు మృతి పట్ల నివాళి

సాగర్‌నగర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : రాజా వేగేశ్న ఫౌండేషన్ చైర్మన్ ఆనందరాజు మృతి పట్ల వాడపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం సంతాపం వ్యక్తం చేశారు. తొలుత పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనందరాజు పాఠశాల అభివృద్ధికి రూ. కోటి 20 లక్షల వితరణగా అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాణి లలిత, మాజీ సర్పంచ్ చెన్నా దాసు, తదితరులు పాల్గొన్నారు.

లోటు బడ్జెట్ ఉన్నా.. సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


బీఆర్ తాళ్లవలస సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా

పద్మనాభం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. అయినాడ, బీఆర్ తాళ్లవలసలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా.. ఎన్నికల హామీలను విస్మరించమన్నారు. టీడీపీ హయాంలో అయినాడ రోడ్డుకు చేసిన ప్రతిపాదనను వైసీపీ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, మళ్లీ నిధులు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె. లీలావతి, టీడీపీ నాయకులు రమణ, అనిల్, దామోదరరావు, నందీశ్వరరావు, కాళ్ల సత్యనారాయణ, గెద్దప్రసాద్, ఎర్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. 3వ వార్డు నేరేళ్లవలసలో కూటమి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె. నాగరాజు, ఎం. సంజీవ్, నరసింగరావు, వెంకటరావు, రేగాని శంకర్, కర్రి శివ, నరసింగరావు, దౌలపల్లి హరీశ్, రాము, పి. శంకర్‌రెడ్డి, రేగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఆరో వార్డులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ ఆధ్వర్యంలో పిలకవానిపాలెం, నగరంపాలెం గ్రామాల్లో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, నాయకులు అచ్చుతరావు, మామిడి దుర్గారావు, నాగోతి సూర్యప్రకాశరావు, పోతిన నాయుడు, పీవీఎస్ఎన్ బాలాజీ, పోతిన ప్రసాద్ పాల్గొన్నారు.

కొమ్మాది : రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత నాయకుడు గరే గురునాథ్, క్లస్టర్ ఇన్‌చార్జి మన్యాల సోంబాబు అన్నారు. ఆరో వార్డు పీఎంపాలెంలోని ఆర్‌హెచ్ కాలనీ, గాయత్రినగర్, రేవళ్లపాలెం, రిక్షా కాలనీలో జరిగిన తొలి అడుగు కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లొడగల జానకీరామ్, రెడ్డి సత్యనారాయణ, పోతిన రఘు, పోలిశెట్టి నాగేశ్వరరావు, నాగోతి వెంకట్రావు, పాల్గొన్నారు.

ఆనందపురం తహశీల్దార్‌గా శ్రీనుబాబు బాధ్యతల స్వీకరణ

ఆనందపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఆనందపురం మండల తహశీల్దార్‌గా సూరిశెట్టి శ్రీనుబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చింతపల్లిలో సివిల్ సప్లై డీటీగా ఉన్న ఆయన రెండేళ్ల క్రితం భీమిలి హెచ్‌డీటీగా బదిలీపై వచ్చారు. అక్కడి నుంచి తహసీల్దార్‌గా పదోన్నతిపై మండలానికి వచ్చారు. డీటీ చేతన్‌కుమార్, ఆర్ఐ అవినాష్, జిల్లా వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావు, తదితరులు నూతన తహశీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా శ్రీనుబాబు తొలుత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆనందపురంలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.


ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసిన తహశీల్దార్ శ్రీనుబాబు

తగరపువలసలో కార్మిక సంఘాల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

తగరపువలస, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లో సీపీఎం, సీపీఐ నాయకులు సమ్మెను వేర్వేరుగా నిర్వహించారు. తొలుత వారు తగరపువలస అంబేడ్కర్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లో ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్పొరేటర్ బి. గంగారావు, నాయకులు మూర్తి, అప్పలనాయుడు, నరసింగరావు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు నెలకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వరరావు, పడాల గోవిందరావు, సీపీఐ నాయకులు కె. రాంబాబు, చిల్ల కొండ్రెడ్డి, ఎం. అప్పలరాజు, అప్పలసూరి, అంగన్‌వాడీ నాయకులు లక్ష్మీపార్వతి, ఆటో కార్మికులు, ప్రజా నాట్య మండలి కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్ల అద్దాలు పగలకొట్టి డిస్‌ప్లేలు చోరీ

సాగర్‌నగర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఇంటి వద్ద పార్కు చేసి ఉన్న కార్ల అద్దాలను పగలకొట్టి వాటిలో ఉన్న డిస్‌ప్లేలు చోరీ చేసిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి గుడ్లవానిపాలెం ఓషన్ డ్రైవ్ లేఅవుట్ వద్ద జరిగింది. భీష్మారెడ్డి, సురేశ్ కారు డ్రైవర్లు. ఎప్పటిలాగే రాత్రి ఇంటికి సమీపంలో ఉన్న రహదారిపై కార్లను పార్కు చేశారు. దొంగలు అద్దాలు పగలకొట్టి కార్లలో ఉన్న డిస్‌ప్లేలు పట్టుకుపోయారు. బాధితులు ఆరిలోవ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన జరిగిన ప్రాంతం వద్ద సిసి కెమెరాలను పరిశీలించారు. దొంగలు ఆటోలో వచ్చి ఈ చోరీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఈ తరహా దొంగతనాలు మరి కొన్నిచోట్ల కూడా జరిగినట్టు తెలుస్తోంది.

డివైడర్‌ను ఢీకొన్న కారు

ఎండాడ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఎండాడ పెట్రోల్ బంకు సమీపంలోని జాతీయ రహదారిపై మితిమీరిన వేగంతో వచ్చిన కారు డివైడర్‌ను ఢీకొట్టిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. రుషికొండ నుంచి నగరానికి వెళ్తున్న కారు పెట్రోల్ బంకు సమీపంలో అతివేగం వల్ల డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో నలుగురు యువకులు ఉండగా ఒకరికి గాయాలయ్యాయి. నలుగురు యువకులు మద్యం మత్తులో ఉన్నట్టు స్థానికులు తెలిపారు.

భూ సేకరణ గడువు పొడిగించాలి

భీమునిపట్నం (రూరల్), జూలై 9 (ఆంధ్రజ్యోతి) : దొరతోట-భీమిలి రహదారి విస్తరణకు వీఎంఆర్‌డీఏ ప్రతిపాదించిన భూసేకరణ గడువును పొడిగించాలని తాళ్లవలస, గొల్లలపాలెం, సంగివలస, వెల్లంకి అగ్రహారం గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారి విస్తరణకు ఎనిమిది గ్రామాలకు చెందిన భూములను సేకరిస్తున్నట్టు వీఎంఆర్‌డీఏ అధికారులు ఈఏడాది మే 9న ఒక పత్రికలో (ఆంధ్రజ్యోతి కాదు) ప్రకటన జారీ చేశారు. 15 రోజుల్లో అభ్యంతరాలు తెలియజేయాలని గడువు విధించారు. ఆలోగా అభ్యంతరాలు తెలియజేయకపోతే ప్రజలు ఆమోదిస్తున్నట్టు భావించి భూసేకరణ చేస్తామని ప్రకటించారు. అయితే ఈ ప్రకటన ప్రముఖ దిన పత్రికల్లో ప్రచురణ కాకపోవడంతో విషయం రైతులకు తెలియలేదు. ప్రస్తుతం అధికారులు చేస్తున్న ప్రయత్నాలు తెలుసుకుని తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా భూసేకరణ సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గడువు పొడిగించి, తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరుతున్నారు. కాగా ఈ రహదారిని 24 మీటర్ల వెడల్పు చేసి 4.41 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్డు వేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సుమారు 18 ఎకరాల వరకూ భూసేకరణ చేయాల్సి ఉంది.


ఎంవీపీ కాలనీ : తెన్నేటి పార్కు, రహదారిలో భక్తులు


ఎంవీపీ కాలనీ : ఒకటో సెక్టరులో ఆకట్టుకున్న అప్పన్న విగ్రహ నమూనా


స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సంఘం, సింహాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న అజయశర్మ


వెంకోజీపాలెం : ఎంఎంటీసీ కాలనీ వద్ద సీఎంఆర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్ వద్ద భక్తుల కోలాహలం



ఎంఎంటీసీ కాలనీ వద్ద లక్ష కర్పూరం బిళ్లతో అఖండ హారతికి చేసిన ఏర్పాటు


ఆరిలోవ : ట్రాఫిక్ నియంతిస్తున్న సీఐ ప్రసాద్

సింహగిరి ప్రదక్షిణం.. వెల్లివిరిసిన భక్తిభావం

- ఉదయం నుంచి పోటెత్తిన భక్తులు
- దారి పొడవునా వివిధ సంస్థల ప్రసాద వితరణ
- వైద్య శిబిరాలు, మందుల అందజేత
- ఉత్సాహంగా పాల్గొన్న భక్తజనం

సింహగిరి ప్రదక్షిణకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో బుధవారం సింహాచలం మొదలుకొని నగరంలోని ఆరిలోవ, హనుమంత వాక, మద్దిలపాలెం, హెచ్‌బీ కాలనీ, అక్కయ్యపాలెం, మురళీనగర్, ఎన్ఏడీ జంక్షన్, గోపాలపట్నం ప్రాంతాలు భక్తుల రద్దీతో సందడిగా మారాయి. దారి పొడవునా వివిధ సంస్థలు ప్రసాద వితరణ చేపట్టాయి.

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సింహగిరి ప్రదక్షిణ సందర్భంగా ఎంవీపీలోని ప్రధాన రహదారి కిక్కిరిసింది. సాయంత్రం వరకూ అంతంతమాత్రంగా ఉన్న భక్త జనం, తర్వాత ఇసుక వేస్తే రాలనంతగా నిండిపోయారు. వీధుల్లో నుంచి ప్రధాన రహదారిపైకి వాహనాలు రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో చాలా వరకూ రద్దీని నియంత్రించగలిగారు. అప్పుఘర్ వద్ద సముద్ర స్నానానికి పోలీసులు అనుమతించడకుండా, ఎన్డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లు అడ్డుగా ఉంటూ బకెట్లతో సముద్ర నీటిని అందించారు. ఆ నీటినే తలపై జల్లుకుని భక్తులు తిరుగుముఖం పట్టారు. సాయంత్రం వరకూ పలువురు దాతలు, సంస్థలు ఏర్పాటు చేసిన ప్రసాదాల కౌంటర్లు ఖాళీగా కనిపించినప్పటికీ, సాయంత్రం నుంచి విపరీతమైన రద్దీ ఏర్పడింది. ప్రసాదాలకు క్యూ కట్టారు. ఎంవీపీ కాలనీలోని శ్రీవంశీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అప్పన్న ఆలయ నమూనా సెట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం పదకొండు గంటల నుంచి ప్రారంభించిన ప్రసాద వితరణలో పాతిక రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. తెల్లవారు జాము చివరి భక్తుడి వరకూ పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. లుంబినీ పార్కుకు వచ్చిన భక్తులు సముద్ర నీటిని తలపై జల్లుకుని, కాసేపు పార్కులో విశ్రమించారు. అక్కడ ఉన్న వైద్య శిబిరంలో అవసరమైన వారు మందులు స్వీకరించారు. ఏసీపీ అన్నెపు నర్శింహమూర్తి పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

సేవలో వివిధ సంఘాలు..

వెంకోజీపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి అప్పన్నను స్మరించుకుంటూ సింహాచలం కొండ చుట్టూ బుధవారం గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు వివిధ సంఘాలు, స్వచ్ఛసేవా సంస్థలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంచినీటిని అందజేయడం నుంచి ఆహార పదార్థాలు, తినుబండారాలను పంపిణీ చేయడమే కాకుండా అక్కడక్కడ సింహాద్రి అప్పన్న ప్రతిమలను ఏర్పాటు చేసి వారిలోని భక్తిని మరింత పెంపొందింపజేశారు. కొంతమంది ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గిరి ప్రదక్షికులకు కావాల్సిన వైద్య సేవలను కూడా అందజేశారు. హెచ్‌బీ కాలనీలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సంఘం, సింహాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, టీ, కాఫీ, బిస్కెట్లను అందించారు. ఉత్తరాంధ్ర పోరాట సమితి కార్యదర్శి అజశర్మ, స్టీల్‌ప్లాంట్ సీడబ్ల్యుసీ కార్యదర్శి పి.శ్రీనివాస్ పట్నాయక్, ఇతర ఉద్యోగులు పాల్గొని భక్తులకు వితరణ చేశారు. కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం, శ్రీసద్గురు సాయినాథ వెల్ఫేర్ అసోసియేషన్, కిరణ్మయి మహిళా మండలి ఆధ్వర్యంలో సింహాద్రి అప్పన్న ప్రతిమను ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గిరిప్రదక్షికులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. దీంతో పాటు టీ, బిస్కెట్లు, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పాత వెంకోజీపాలెంలో శ్రీసీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు బిర్యాని, అంబలి, స్వీట్ కార్న్ వంటివి పంపిణీ చేశారు. సీఎంఆర్ ఆధ్వర్యంలో ఎంఎంటీసీ త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సింహాద్రి అప్పన్న ప్రతిమను ఏర్పాటు చేసి, ప్రసాద వితరణ చేశారు. ఇక్కడే ఓ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో లక్ష కర్పూరం బిళ్లలతో అఖండ హారతిని వెలిగించారు. వీరితో పలువురు యువకులు, హెచ్‌బీ కాలనీ రజక సేవా సంఘం సభ్యులు, మహిళలు భక్తులకు వివిధ తినుబండారాలు, తాగునీరు, చిన్న చిన్న డ్రింక్ బాటిల్స్ పంపిణీ చేశారు.

జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు

గిరిప్రదక్షికులకు అవసరమైన కనీస సౌకర్యాలను జీవీఎంసీ భక్తులకు కల్పించింది. కొత్త వెంకోజీపాలెం శివాలయం వద్ద తాత్కాలిక మరుగుదొడ్లు, హెచ్‌బీ కాలనీ జంక్షన్‌లో విద్యుత్ లైట్లు, మంచినీటి సరఫరా ఏర్పాటు చేశారు.

ఎప్పటికప్పుడు పరిశుభ్రత..

గిరిప్రదక్షికులు తిరిగే ప్రాంతాల్లో భక్తులు సేవా సంస్థలు అందజేస్తున్న ప్రసాదాలు, పానీయాలను తిని, తాగి పడేసిన పేపర్లు, గ్లాసులను ఎప్పటికప్పుడూ పారిశుధ్య కార్మికులు తొలగించి పరిసరాలను శుభ్ర పరిచారు.

కొత్త వెంకోజీపాలెంలో ట్రాఫిక్ సర్దుబాటు

కొత్త వెంకోజీపాలెం జాతీయ రహదారిపై భక్తులు రోడ్డు దాటేందుకు వీలుగా పోలీసులు ట్రాఫిక్ నిలిపి భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ. జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి అప్పన గిరి ప్రదక్షిణను బుధవారం ఉదయం నుంచి భక్తజనం పోటెత్తారు. అంతా భక్తిశ్రద్ధలతో గిరిప్రదర్శన చేసేందుకు తరలి వచ్చారు. అడవివరం, చినగదిలి, శ్రీకృష్ణాపురం తదితర ప్రాంతాల్లో భక్తులకు పలు రకాల ప్రసాదాలు అందించేందుకు వివిధ సంస్థలు ఏర్పాట్లు చేశాయి. పైనాపిల్‌కాలనీలో హైదరాబాద్‌నకు చెందిన కందాల శ్రీనివాస్ కుటుంబానికి చెందిన సుమారు 100 మంది వచ్చి వారు తమ సొంత నిధులతో గిరి ప్రదక్షిణ భక్తులకు ప్రసాదాలు, తాగునీరు గోధుమ హల్వా, దద్దోజనం, మైసూరు బొండాలు వంటివి రాత్రి 10 గంటల వరకు పంపిణీ చేశారు. చేసారు సుమారు 10 సంవత్స రాల నుంచి ఈ విధంగా తాము ప్రసాదాలను అందజేస్తున్నట్టు వారు తెలిపారు. అలాగే వియ్యపు సన్యాసిరావు భువనేశ్వరి దేవీ పేరుతో సంఘాన్ని స్థాపించి సుమారు ఐదు సంవత్సరాల నుంచి దారపాలెం హిల్ వారు ప్రసాదాలను అందించారు.

అలాగే పైనాపిల్ కాలనీలో విశాఖ వుడ్ డెకార్ వెల్ఫేర్ వారు ప్రసాదాలను అందించారు, ముడసర్లోవకు ఎగువ భాగాన గల ఒక సేవా సంస్థ వారు సుమారు 30 సంవత్సరాల నుంచి ప్రసాదాలను వితరణ చేస్తున్నారు. ఆరిలోవ హెల్త్ సిటీలో గల ఆస్పత్రి వారు ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహించి బీపీ, షుగర్ చేసి అవసరమైన గిరి ప్రదక్షిణ భక్తులకు మందులు అందజేశారు. విమ్స్ ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఆరిలోవ ప్రెస్ క్లబ్ వారు గిరి భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు.

సందడిగా సాగర తీరం..

బీచ్‌రోడ్డు, జులై 9, (ఆంధ్రజోతి) : సింహాచలం గిరి ప్రదక్షిణకు భారీగా తరలి వచ్చిన భక్తులతో ఆర్కే బీచ్ తీరం హోరెత్తింది. సింహాచలం కొండను ప్రదక్షిణకు వచ్చిన భక్తులు సేద తీరడానికి సముద్ర తీరానికి అధిక సంఖ్యలో చేరడంతో తీర ప్రాంతమంతా కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు రావడంతో సముద్ర తీరం ఎటు చూసినా సందడి కనిపించింది. నగరంతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, రాజమం డ్రి తదితర జిల్లాలు, ప్రాంతాల జనం తరలివచ్చారు. వీరిలో అధిక శాతం సముద్రంలో స్నానాలు చేసేందు కు ఆసక్తి చూపారు. తీరం వద్ద పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. సముద్రం లో స్నానాలకు దిగేందుకు ఆసక్తి చూపిన భక్తులకు గజ ఈతగాళ్లు సముద్రంలో పోవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఆర్కే బీచ్ వద్ద వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

భక్తుల కాళ్లకు మర్దన చేసిన సత్యసాయి భక్తులు


ఎంవీపీ కాలనీ : భక్తుల కాళ్లకు మర్దన చేస్తున్న సత్యసాయి సేవా సంస్థ భక్తులు

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులకు కాళ్ల నొప్పులు ఉంటే వారికి కూర్చోబెట్టి కాళ్లకు నూనెతో మర్దన చేసి, శెభాష్ అనిపించుకున్నారు సత్యసాయి భక్తులు. విశాఖ జిల్లా శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ జరిగే వివిధ ప్రాంతాల్లో సత్యసాయి భక్తులు ప్రత్యేక మూలికలతో తయారు చేసిన నూనెతో మహిళల కాళ్లకు మర్దన చేసి, వారికి ఉపశమనం కలిగించారు. ఈ సేవలను ఎమ్మెల్యే గణబాబు అభినందించారు. భక్తులకు మజ్జిగ అందించారు. వివిధ పదాధికారులు, పలు విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- దేశవ్యాప్త సమ్మె బహిరంగ సభలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

సిరిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేలు చెల్లించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలోని భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆలపాలన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం పథకం, వీవోఏ, ఆర్పీ, స్కూల్ శానిటేషన్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆటో, మోటార్, ముఠా, తోపుడుబండ్లు, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కార్మికవర్గాన్ని బానిసలుగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు సంపదను అప్పగించే విధంగా విధానాలు రూపొందిస్తోందని మండి పడింది. కార్మికులకు నష్టం చేసే విధంగా బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను మార్చివేసి 4 లేబర్‌కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్‌కోడ్స్ అమలైతే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కోల్పోతారన్నారు.ఒక్క రోజు సమ్మె చేసినందుకు 8 రోజులు జీతంలో కోత విధించడం, కార్మిక సంఘాల నాయకులను జైలుకు పంపించడం, కార్మిక సంఘాలను రద్దు చేయడం వంటి దుర్మార్గమైన మార్పులకు పాల్పడిందన్నారు. అందుకే సమస్త కార్మికవర్గం ఈ లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని పోరాడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని లేనిపక్షంలో పోరాటం మరింత ఉ ధృతంగా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘం నాయకులు ఎన్.కనకారావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, ఏఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులురాలు ఎం.లక్ష్మి ప్రసంగించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.మన్మథరావు, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అఖిల పక్ష కార్మిక నేతలు

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 32, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 38, పచ్చిమిర్చి 64, కాకరకాయలు 36, బీరకాయలు 44, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండకాయలు 44, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 66, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 45, బద్దచిక్కుడు 50, దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 110, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 44, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్

బ్యాగ్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

భక్తుల సేవలో ఎమ్మెల్యేలు


ఎంవీపీ కాలనీ : ప్రసాద వితరణ చేస్తున్న తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు


గిరి ప్రదక్షిణలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

వెంకోజీపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెంలో కస్తూరి మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరి ప్రదక్షికులకు ప్రసాద వితరణ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు పాల్గొని ప్రసాద వితరణ చేశారు. జీవీఎంసీ 16వ వార్డు పాత వెంకోజీపాలెం జంక్షన్ వద్ద శ్రీరాధాకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో టీడీపీ 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, సంఘం అధ్యక్షులు ఒమ్మి ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 18వ వార్డు పరిధిలోని అప్పుఘర్ వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, తనయుడు ప్రతాప్ రుద్ర, కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలారావు పాల్గొన్నారు. భక్తులకు వివిధ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు చోట్ల వాసవీ క్లబ్, భారతీయ స్టేట్ బ్యాంక్ పెన్షనర్స్ క్లబ్, రియల్ ఎస్టేట్ సంస్థలు, స్థానిక వ్యాపార సంస్థలు భక్తులకు ప్రసాదాలను అందించాయి.


ఎంవీపీ కాలనీలో ప్రసాద వితరణ కౌంటర్ల వద్ద భక్తుల కోలాహలం, పర్యవేక్షిస్తున్న పోలీసులు


ఆరిలోవ : పిల్లపాపలతో గిరి ప్రదక్షిణకు వెళుతున్న ఓ కుటుంబం

రెడ్‌క్రాస్ మురళికి పురస్కారం



గవర్నర్ నజీర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న మురళి

పెదవాల్తేరు, జూలై 9 : (ఆంధ్రజ్యోతి) అనాథ మృతదేహాలకు దహన సంస్కారాలు చేయించడం, మానసిక ఆరోగ్యానికి గురైన వ్యక్తులు, మానసిక దివ్యాంగులను ఆస్పత్రిలో చేర్పడం వంటి సేవలను చేసే రెడ్ క్రాస్ మేనేజర్ ఆవాల మురళికి అరుదైన పురస్కారం దక్కింది. ఈయన పెదవాల్తేరులోని జీవీఎంసీ అధ్వర్యంలో నడుస్తున్న రెడ్ క్రాస్ హోంలెస్ షెల్టర్ మేనేజర్ వ్యవహరిస్తున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏపీ రెడ్ క్రాస్ సొసైటీ 6వ వార్షిక సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా మురళికి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రెడ్‌క్రాస్ కోశాధికారి పి.రామచంద్రరాజు, కార్యదర్శి మరి జవహర్‌లాల్, ఏపీ రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులు, ప్రాజెక్టుల కో-ఆర్డినేటర్ బీవీఎస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ శివనాగేంద్ర రెడ్డి, కార్యదర్శి రవికుమార్ సిబ్బంది, తదితరులు మురళీని అభినందించారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి'


మొక్కలు నాటుతున్న డాక్టర్ శ్వేత

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు కనీస బాధ్యతగా మొక్కలను పెంచాలని డాక్టర్ శ్వేత అన్నారు. ఎంవీపీ కాలనీలోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ విద్యా సంస్థలో గ్రీన్ క్లైమెట్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు, అతిథులు మొక్కలు నాటారు. హెడ్ మిస్ట్రెస్ జాస్లిన్, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



నరసింహనగర్ వద్ద గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

గిరి ప్రదక్షిణకు విశేష స్పందన

- గోవింద నామస్మరణతో నడక
- దారి పొడవునా సేవా కార్యక్రమాలు..
- ప్రతి కూడలిలో భక్తులకు భోజన సదుపాయాలు
- భక్తుల కాళ్లకు నూనెతో స్వచ్ఛంద సంస్థల మర్దన



కైలాసపురం వద్ద భక్తుల సందడి



మందులు పంపిణీ చేస్తున్న టాస్ ప్రతినిధులు



సీతమ్మధార వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా డివైడర్‌పై భోజనం చేస్తున భక్తులు



సీతమ్మధారలో సీఎంఆర్ ఏర్పాటు చేసిన మందిరం వద్ద దండాలు పెడుతున్న భక్తులు

అక్కయ్యపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు చేస్తున్న గిరిప్రదక్షిణకు విశేష స్పందన లభిస్తోంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు గిరి ప్రదక్షిణకు విచ్చేసి వారి భక్తిని చాటుకున్నారు. నరసింహనగర్, సత్యసాయినగర్, శ్రామికనగర్, సింగాలమ్మపురం, కైలాసపురం ప్రాంతాల మీదుగా భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ చేశారు. ఈ ప్రాంతాల్లో దారి పొడుగునా భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసుపత్రుల ప్రతినిధులు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు, వాటర్ బాటిళ్ళు, ఫ్రూట్స్, బాదం మిల్క్ వస్తువులు పంపిణీ చేశారు.

మందుల పంపిణీ

కంచరపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం పరిసర ప్రాంతాల గుండా గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణతో కొనసాగింది.కైలాసపురం,బర్మాక్యాంప్,కప్పరాడ,ఎన్‌జీజీవోస్ కాలనీల్లో తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీమయంగా మారింది.భక్తులకు అడుగడునా జీవీఎంసీ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు,ప్రజలు ఏర్పాటు చేసిన మంచి నీరు,ప్రసాదం,మందుల పంపిణీ జరిగింది.సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బ్యాచ్‌లు,బ్యాచ్‌లుగా గోవింద్ నామస్మరణ చేసుకుంటూ ప్రదక్షిణ చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది.టాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బర్మాక్యాంప్ దగ్గర భక్తులకు మోకాళ్ల ,పాదాలు నొప్పులుకు స్ప్రేలు,జండుబామ్స్,మందులను పంపిణీ చేశారు.

స్వచ్ఛంద సేవలు

సీతమ్మధార, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గిరి ప్రదక్షిణలో భక్తులు ఎండని కూడా లెక్క చేయకుండా బుధవారం మధ్యాహ్నం కాలుతున్న ఎండలోనే నడిచారు. అదే విధంగా భక్తులకు ఇచ్చిన స్వామి వారి టోపీలను వేసుకొని కొంత మంది, గొడుగులు వేసుకొని, తలపై టవల్, చున్ని, బ్యాగ్‌లు వేసుకొని ప్రదక్షిణలు చేశారు. సీతమ్మధార రహదారిలో పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు పలువురు దాతలు ప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ తదితర ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. భక్తులకు సీతమ్మధార కూడలిలో జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా భావంతో వేడి బాదంపాలు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించే విధంగా సీఎంఆర్ ఆధ్వర్యంలో సీతమ్మధారలో ఏర్పాటు చేసిన వరహా లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం భక్తులను ఆకట్టుకుంది. కాలినడకన వచ్చిన భక్తులు అక్కడ స్వామి వారిని దర్శించుకొని ప్రక్కన సీఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదాల స్టాల్‌లో భక్తులకు ప్రసాదం అందచేశారు. మధ్యాహ్నం నుంచి పానీయాలతో పాటు పలు రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ సతీమణి పద్మావతి ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ ప్రతినిధి మాడ, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

నీళ్ళు సింహాద్రి అప్పన్నవి.... కాసులు జీవీఎంసీ సిబ్బందికి

అక్కయ్యపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పేరు సింహాద్రి అప్పన్నది... కాసులు మాత్రం జీవీఎంసీ సిబ్బందికి. జీవీఎంసీలో సిబ్బంది డబ్బులు దండుకోవడానికి దేవుడికి కూడా భయపడడం లేదు. గిరి ప్రదక్షిణ పేరుతో జీవీఎంసీ నీటిని తీసుకొచ్చి బహిరంగ మార్కెట్లో ప్రైవేటు కాంట్రాక్టర్లకు అమ్ముకుంటూ పబ్లిక్‌గా దొరికిపోయారు. జీవీఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ చైతన్య ఆరు వేల లీటర్ల నీటిని బుధవారం ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అమ్ముకున్నాడు. ఇదే వ్యవహారంపై ఆయనను ప్రశ్నించగా ఈపీడీసీఎల్ అధికారులు ఆదేశాలతోనే నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆ వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను ప్రజలు నిలదీయగా ఏఈ సుమన్ ఆదేశాలతోనే నీటిని సరఫరా చేస్తున్నట్లు బదులిచ్చారు. అయితే జీవీఎంసీ నుంచి గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉచితంగా నీటిని సరఫరా చేయమని అధికారుల ఆదేశాలను తన జేబులో డబ్బులు నింపుకోవడానికి బహిరంగ మార్కెట్లో నీటిని విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీనిపై జీవీఎంసీ అధికారులు దృష్టి సారించి విచారణ జరిపితే మరిని వాస్తవాలు బయటకు వస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ చైతన్య విద్యా సంస్థల దాతృత్వం



సీతమ్మధార, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి గిరి ప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు సేవలను అందించే విధంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు స్ఫూర్తితో బి.కళ్యాణ్ చక్రవర్తి మెమోరియాల్ ట్రస్ట్, కె. సాయిభార్గవ్ మెమోరియాల్ ట్రస్ట్ సంయుక్తంగా సీతమ్మధారలో ఉచితంగా మజ్జిగ, బిస్కెట్లు, క్యాండీలు, రవ్వకేసరి, భక్తులకు నొప్పి నివారణ మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కెవి రమణ, ప్రిన్సిపాల్, ఏఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

(5వ పేజీ తరువాయి)

ఫలహారాలు, పండ్లు, పానీయాలు అందించారు. ఎవరికీ ఆకలి దప్పిక లేకుండా చేశారు. కాళ్ల నొప్పులతో మార్గం మధ్యంలో కూలబడిపోయిన వారికి సత్యసాయి సేవా సంస్థ సభ్యులు ఆప్యాయంగా ఆయుర్వేద తైలం రాసి, మసాజ్ చేసి పునరుత్తేజం కల్పించారు.

ఏఐ సాయంతో భక్తుల సంఖ్య లెక్కింపు

ఏటా గిరి ప్రదక్షిణకు ఎంత మంది భక్తులు వచ్చారనేది ఒక అంచనాగా చెప్పేవారు. గత ఏడాది నాలుగు లక్షల మంది పాల్గొనగా ఈసారి ఐదు లక్షల మంది వస్తారని భావించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. బందోబస్తు, భక్తుల భద్రత కోణంలో గిరి ప్రదక్షిణ మార్గం 32 కి.మీ. పొడవునా ఈసారి సీసీ కెమెరాలు పెట్టారు. ముఖ్యమైన జంక్షన్లలో కొన్నింటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. మనుషుల ముఖాలను గుర్తు పట్టే విధంగా చేశారు. దాంతో గిరి ప్రదక్షిణలో ఎంత మంది పాల్గొన్నారనేది కచ్చితంగా తెలుసుకునే అవకాశం ఏర్పడింది. పోలీసులు, జీవీఎంసీ అధికారులు కలిసి ఈ వ్యవస్థను ఏర్పాటుచేశారు.

ట్రాఫిక్ జామ్

గిరి ప్రదక్షిణకు ఇబ్బందులు లేకుండా పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. అయితే శివారు ప్రాంతాలతో పాటు సాయంత్రం నుంచి జాతీయ రహదారిపైనా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేపగుంట జంక్షన్ పద్మవ్యూహంగా మారిపోయింది. హనుమంతవాక జంక్షన్, వెంకోజీపాలెం, ఎన్ఏడీ జంక్షన్‌లలో కూడా వాహన చోదకులు ఇబ్బందిపడ్డారు.

ఎన్ని పనులు ఉన్నా...

గడిచిన ఆరేళ్లుగా గిరి ప్రదక్షిణకు వస్తున్నా. తొలిసారి వచ్చినప్పుడు స్వామికి నా కష్టాన్ని చెప్పుకున్నా. నా మొర విన్న స్వామి దాని నుంచి నన్ను గట్టెక్కించారు. అప్పటి నుంచి స్వామిని బలంగా విశ్వసించడం మొదలు పెట్టాను. అందుకే ఎన్ని పనులు ఉన్నా ఏటా గిరి ప్రదక్షిణకు వస్తుంటాను.

- వెలువల వీర వెంకటరమణ, అన్నవరం

జడ్పీ చైర్‌పర్సన్‌కు షాక్

(5వ పేజీ తరువాయి)

చైర్‌పర్సన్ సుభద్ర వ్యవహారశైలితోనే ఆమెపై తిరుగుబాటు చేయాల్సి వచ్చిందని సభ్యులు చెబుతున్నారు. జడ్పీ సమావేశ మందిరం బయట రోలుగుంట జడ్పీటీసీ సభ్యురాలు పోతుల రమణమ్మ 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 20 శాతం చైర్‌పర్సన్ తనకు నచ్చిన వారికి కేటాయిస్తున్నారని, అయితే ఈ విషయం తమకు కనీసం చెప్పడం లేదని ఆరోపించారు. జిల్లాకు సాధారణ నిధులు ఏ మేరకు విడుదలయ్యాయి?, వాటిలో ఏఏ పద్దుల కింద ఎంత ఖర్చుచేశారు అనే వివరాలు రహస్యంగా ఉంచుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జడ్పీ కార్యాలయంలో సమావేశాలకు వచ్చే మహిళా సభ్యులకు కనీసం శుభ్రమైన మరుగుదొడ్లు కూడా లేవన్నారు. జడ్పీటీసీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి ఈ ఏడాది సెప్టెంబరు 24 నాటికి నాలుగు సంవత్సరాలవుతోందని, తమకు కనీస మర్యాద, గౌరవం లేవని మునగపాక జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ ఆరోపించారు. సెప్టెంబరు 24వ తేదీ తరువాత అవిశ్వాసం ప్రతిపాదిస్తామన్నారు. బుధవారం సమావేశానికి మైదాన ప్రాంతంలో 18 మంది, ఏజెన్సీలో నలుగురు హాజరుకాలేదు. వారిలో ఇద్దరు వైస్ చైర్మన్లు బీవీ సత్యవతి, సుంకరి గిరిబాబు ఉన్నారు. కాగా విశాఖ జిల్లాలో 39 మంది జడ్పీటీసీ సభ్యులు ఉండగా ఇద్దరు మృతిచెందారు. మరొకరు రాజీనామా చేశారు. చైర్‌పర్సన్‌ను మినహాయిస్తే ప్రస్తుతం 35 మంది సభ్యులు ఉన్నారు. అందులో టీడీపీ, సీపీఎంలకు ఒక్కొక్క సభ్యుడు ఉన్నారు. అవిశ్వాసం ప్రతిపాదించాలంటే 21 మంది సభ్యుల మద్దతు ఉండాలి.

బటర్‌ఫ్లై పార్కు స్థలం బదలాయింపుపై స్టే

(5వ పేజీ తరువాయి)

పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావుకు ఇచ్చి, వారి స్థలాన్ని జీవీఎంసీ తీసుకొనేందుకు అనుమతిస్తూ ఈ ఏడాది మే 13న పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ జనసేన కార్పొరేటర్ పీవీఎల్ఎన్ మూర్తియాదవ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిల్ బుధవారం విచారణకు రాగా సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ...పార్కు స్థలాన్ని ఇతర అవసరాల కోసం వినియోగించడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమన్నారు. పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులతో పరస్పర మార్పిడి చేసుకొనే నిర్ణయాన్ని అధికారులు గతంలో వెనక్కి తీసుకున్నారన్నారు. తాజాగా భూమార్పిడికి అనుమతిస్తూ మే 13న పురపాలక శాఖ ప్రొసీడింగ్స్ ఇచ్చిందన్నారు. అందులో ఎలాంటి కారణాలు పేర్కొనలేదన్నారు. ప్రైవేటు వ్యక్తులకు మేలు చేసేలా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు.

కదం తొక్కిన కార్మికులు

(5వ పేజీ తరువాయి)

శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆటో, మోటార్, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, కనీస పెన్షన్ రూ.9,500 ఇవ్వాలన్నారు. సమ్మెకు సీపీఎం, సీపీఐ, ఇతర వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాలు కూడా పాల్గొన్నాయి.

పొర్లుపాలెం రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే

(5వ పేజీ తరువాయి)

చేయడంపై 'కూటమి నేత మాస్టర్ ప్లాన్' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది. అవసరం లేకపోయినప్పటికీ అస్మదీయులైన వారికి టీడీఆర్‌లను ఇచ్చేందుకు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు దిద్దుబాటు చర్యలపై దృష్టిసారించారు. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన 20 రహదారుల్లో అత్యవసరంగా విస్తరించాల్సిన వాటిని పక్కనపెట్టి గంటకు పది వాహనాలు మించి తిరగని రోడ్డును ఆగమేఘాల మీద విస్తరించాల్సిన అవసరం ఏమొచ్చింది?, రైల్వే ట్రాక్ కారణంగా రోడ్డు డెడ్ ఎండ్ అవుతున్నందున భవిష్యత్తులో అటువైపు నివాసాలు గానీ, పరిశ్రమలుగానీ వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా ఎందుకు విస్తరించాలని నిర్ణయించారు?...వంటి ప్రశ్నలకు టౌన్‌ప్లానింగ్ అధికారుల వద్ద సమాధానం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఆ రోడ్డును విస్తరణ జాబితాలో చేర్చాల్సి వచ్చిందని చెబుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పడానికి సాహసించలేకపోతున్నారు. అయితే రోడ్డు విస్తరణకు ఆర్‌డీపీ ఇప్పటికే పూర్తయినా ఇంకా ఆమోదం పొందలేదని, నంబర్ కూడా జారీకాలేదు కాబట్టి, ప్రతిపాదనను ఇప్పుడు నిలిపివేసేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో తమ తప్పులేకుండా రోడ్డు విస్తరణను నిలిపేసేందుకు వీలుగా ఆ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలో ఉంది?, గంటకు ఎన్నివాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి?, భవిష్యత్తులో ట్రాఫిక్ ఏ స్థాయిలో పెరిగే అవకాశం ఉందనే విషయాలను తెలుసుకునేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సర్వే చేయాలంటూ ట్రాఫిక్ పోలీసులను కోరాలని టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు. రెండు, మూడు రోజుల్లో ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాయనున్నట్లు జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు.

జిల్లా నెట్‌బాల్ జట్టు ఎంపికలు నేడు

విశాఖపట్నం స్పోర్ట్స్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా సీనియర్ పురుషులు, మహిళల నెట్‌బాల్ జట్టు ఎంపికలు గురువారం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు గోపీ కృష్ణ ఫోన్:93939 96660లో సంప్రదించాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైనవారు కృష్ణా జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు.

పాఠశాలకు బీరువాల వితరణ



ప్రధానోపాధ్యాయినికి బీరువా తాళాలు అందిస్తున్న ఎస్‌బీఐ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు ఎస్‌బీఐ రీజనల్ ఆఫీస్-2 చీఫ్ మేనేజర్ ఎల్.అశోక్‌కుమార్ రెండు బీరువాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారికి బీరువా తాళాలను అందించారు. బ్రాంచ్ మేనేజర్ ఎం.మల్లిఖార్జునరావు, చీఫ్ అసోసియేట్ ఎ.యుగంధర్, సీనియర్ ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు, సీఆర్పీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాధవధార/కంచరపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్-2 ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు. ఎన్ఎస్‌టీఎల్ మాధవధార సబ్‌స్టేషన్ పరిధిలోని తెన్నేటినగర్, కళింగనగర్, సీతన్నగార్డెన్స్ ఫీడర్ల పరిధిలో పనులు చేపట్టనున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. మాధవధార బస్టాప్ ప్రాంతం, గాయత్రి విద్యామందిర్ రోడ్డు, కళింగనగర్ నుంచి దిగువ వాటర్ ట్యాంక్ రోడ్డు, ఎంఎన్ఆర్ పార్క్, మాధవస్వామి పుణ్య క్షేత్రం పరిసరాల్లో సరఫరా ఉండదన్నారు.

కంచరపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 11న మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. లోకోషెడ్ ఫీడర్ పరిధిలోని చాకలి గెడ్డ, ఆశవానిపాలెం, దయానంద నగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మురళీనగర్ వద్ద కోలాహలం



మురళీనగర్ వద్ద ప్రసాదాల పంపిణీ

మురళీనగర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సింహాచలం గిరిప్రదక్షిణకు వెళ్తున్న భక్తుల కోలాహలంతో మురళీనగర్ వద్ద సందడి నెలకొంది. భక్తులు పోటెత్తారు. ఆలయం దగ్గరి తొలిపావంచా నుంచి బయలు దేరిన భక్తులు తిరిగి నగర ప్రాంతాల మీదుగా ఊర్వశిజంక్షన్, మురళీనగర్, మాధవధార, ఎన్ఏడి ప్రాంతాల నుంచి కాలినడక సాగించి సింహాచలం చేరారు. 32 కిలోమీటర్ల సుదీర్ఘ కాలి నడకలో అలసిన యాత్రికులకు దేవస్థానం, జీవీఎంసీ సహా స్వచ్ఛందంగా పలువురు అన్న పానీయాల్ని అందించారు. 51వవార్డు 48ఎ బస్ రూట్ మీదుగా చేరిన భక్తులకు వార్డు కార్పొరేటర్ ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదాలను నగర వైసిపి అధ్యక్షుడు కెకె.రాజు అతిథిగా హాజరై భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

ప్రజావేదిక డిమాండ్



సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల నేతలు

అల్లిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లో బస్తర్ ఐ.జి .సుందర్ రాజ్ మావోయిస్టులను ఉద్దేశించి 'లొంగిపొండి లేకుంటే చంపేస్తామ'ని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టు పార్టీలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల వేదిక నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న హత్యాకాండను అపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అటవీ సంరక్షణ చట్టం 2006 పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ యాక్ట్ పీసా యాక్ట్ అన్నింటినీ బుట్టదాఖలు చేసి అడవుల నుంచి ఆదివాసీలను బయటకు గెంటేసే కుట్రను కేంద్రప్రభుత్వం చేస్తుందని దీనికి ఆపరేషన్ కగార్ అని పేరు పెట్టి చేస్తున్న మారణకాండపై ప్రజాస్వామిక వాదులు గొంతువిప్పాలని ప్రజాసంఘాల వేదిక డిమాండ్ చేసింది. సమావేశంలో పాత్రపల్లి చంద్రశేఖర్, ఎం.లక్ష్మి, అత్తిలి విమల, లలిత, పద్మ, కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

అద్భుత కల్పనల కళాపూర్ణోదయం



మాట్లాడుతున్న డాక్టర్ సూర్యారావు

సీతంపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): విజయనగర సామ్రాజ్య కాలం నాటి ప్రబంధాల్లో విశిష్టమైనది పింగళి సూరన కళాపూర్ణోదయం, అద్భుత కల్పనం కళాపూర్ణోదయమని ప్రముఖ విశ్లేషకులు, రచయిత డాక్టర్ డివి సూర్యారావు పేర్కొన్నారు. సీతంపేట రాజేంద్రనగర్‌లో గల ప్రిజమ్ కళాశాల్లో సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమంలో భాగంగా కళాపూర్ణోదయంపై చర్చ నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ డివి సూర్యారావు మాట్లాడుతూ సంస్కృత కావ్యాల్లో, పురాణ ఇతిహాసాల్లో కళాపూర్ణోదయంపై విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవిఎస్ మూర్తి, ద్విభాష్యం రాజేశ్వరరావు, డాక్టర్ సూరపనేని విజయకుమార్, సిహెచ్ చినసూర్యనారాయణ, భాగవతుల సత్యనారాయణ మూర్తి, కుప్పిలి బీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ యోచన మంచిదికాదు

మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ



సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

డాబాగార్డెన్స్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం చూడటం మంచిదికాదని, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రజలకు సరైన జవాబుదారీతనం కలుగుతుందని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ అన్నారు. బుధవారం సాయంత్రం ఎల్ఐసీ బిల్డింగ్ ఆవరణలో దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ఐసీఈయూ విశాఖపట్నం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగాలను, బ్యాంకులు, ఎల్ఐసీ, జీఐసీ, స్టీల్‌ప్లాంట్‌తో పాటు అనేక రంగాలను ప్రైవేటీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీమాలో ఎఫ్‌డీఐని 100 శాతం పెంచాలనే ప్రతిపాదన దేశానికి, పాలసీదారుల ప్రయోజనాలకు హానికరమన్నారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ మరో ప్రజా వ్యతిరేక చర్య అన్నారు. కార్మిక చట్టాలను 4 కార్మిక కోడ్‌లుగా సవరించడమనేది కార్మికులను బానిసత్వంలోకి నెట్టడమేనన్నారు. వెంటనే ఓపీఎస్ అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీఈయూ అధ్యక్షురాలు ఎం.కామేశ్వరి, కార్యదర్శి జి.వరప్రసాద్, మీడియా ఇన్‌చార్జ్ ఎ.రామకృష్ణ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా పలు ప్రాంతాల్లో కార్మికులు నినదించారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: పాలమరశెట్టి



శివనగర్ కాలనీలో మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు

మద్రిపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 53వ వార్డు పరిధి శివనగర్ కాలనీలో 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అవలుచేసిన సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సీఎం అమలు చేస్తున్నారన్నారు. బలహీనవర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తుందన్నారు. మాజీ కార్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి, నాయకులు డీవీశ్రీను, కంచరాన శ్రీనివాసరావు, కోన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్టర్ పట్టాభిరామ్ మృతికి సంతాపం



డాక్టర్ పట్టాభిరామ్ చిత్రపటం వద్ద ప్రముఖుల నివాళి

సీతంపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ సంస్మరణ సభను బుధవారం నిర్వహించారు. ఆయన అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భరణికాన రామారావు, కె.విజయకుమార్, నరవ ప్రకాశరావు, డాక్టర్ కెవిఎస్ మూర్తి, కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పట్టాభిరామ్ చిత్రపటంపై పూలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.వి. పట్టాభిరామ్‌తో తమకున్న అనుభవాలను వక్తలు గుర్తుచేసుకున్నారు.

కేకే లైనులో రైల్వే జీఎం తనిఖీలు

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): తూర్పుకోస్తారైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం కేకే లైను-2 లో తనిఖీలు చేశారు. ఇటీవల జరతి, మల్లిగూడ స్టేషన్ల మధ్య కొండ చరియలు విరిగిపడిన ప్రాంతంలో చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించారు. అక్కడి యార్డులు, ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, పాయింట్లు, క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లను పరిశీలించి భద్రతా అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం అక్కడ నుంచి విండో ట్రైలింగ్ చేసి కొరాపుట్-రాయగడ లైనులో వంపులు, వంతెనలు, సొరంగాలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణను తనిఖీ చేశారు. అలాగే లెల్లిగుమ్మ-రౌలి మధ్య గల ప్రధాన వంతెన, కాకిరిగుమ వద్ద సైడింగ్‌ను పరిశీలించారు. జగదల్‌పూర్-కొరాపుట్ లైనులో ట్రాక్, స్టేషన్లు, యార్డులతోపాటు పాయింట్లు, క్రాసింగ్‌లు, వంతెనలు పరిశీలించి భద్రత చర్యల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో డీఆర్ఎం లలిత్ బొహ్రా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై శ్రామిక్ కాంగ్రెస్ ధర్నా



విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తూర్పుకోస్తారైల్వే శ్రామిక్ కాంగ్రెస్ బుధవారం ధర్నా నిర్వహించింది. రైల్వే కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ ధర్నాలో యూనియన్ నాయకులు సంపత్‌కుమార్, టి.వి.మౌలీశ్వరరావులు మాట్లాడారు. కొత్త పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) రద్దు, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణ, 8వ వేతన సవరణ ఖరారు చేయడం, కొత్త పోస్టుల సృష్టిపై నిషేధం ఎత్తివేయాలన్న డిమాండ్లు వినిపించారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాలకు స్వస్తి చెప్పడం, వివిధ విభాగాల్లో ఉద్యోగుల సదుపాయాలను మెరుగుపరచడం, సీఆర్ఎస్‌ను వేగవంతం చేసి కేటగిరీల వారీగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే అధికారులకు



ఎంవీపీ కాలనీ : తెన్నేటి పార్కు, రహదారిలో భక్తులు



ఎంవీపీ కాలనీ : ఒకటో సెక్టరులో ఆకట్టుకున్న అప్పన్న విగ్రహ నమూనా



స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సంఘం, సింహాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న అజయశర్మ



వెంకోజీపాలెం : ఎంఎంటీసీ కాలనీ వద్ద సీఎంఆర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్ వద్ద భక్తుల కోలాహలం



ఎంఎంటీసీ కాలనీ వద్ద లక్ష కర్పూరం బిళ్లతో అఖండ హారతికి చేసిన ఏర్పాటు



ఆరిలోవ : ట్రాఫిక్ నియంత్రిస్తున్న సీఐ ప్రసాద్

సింహగిరి ప్రదక్షిణం.. వెల్లివిరిసిన భక్తిభావం

- ఉదయం నుంచి పోటెత్తిన భక్తులు
- దారి పొడవునా వివిధ సంస్థల ప్రసాద వితరణ
- వైద్య శిబిరాలు, మందుల అందజేత
- ఉత్సాహంగా పాల్గొన్న భక్తజనం

సింహగిరి ప్రదక్షిణకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో బుధవారం సింహాచలం మొదలుకొని నగరంలోని ఆరిలోవ, హనుమంత వాక, మద్దిలపాలెం, హెచ్‌బీ కాలనీ, అక్కయ్యపాలెం, మురళీనగర్, ఎన్ఏడీ జంక్షన్, గోపాలపట్నం ప్రాంతాలు భక్తుల రద్దీతో సందడిగా మారాయి. దారి పొడవునా వివిధ సంస్థలు ప్రసాద వితరణ చేపట్టాయి.

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సింహగిరి ప్రదక్షిణ సందర్భంగా ఎంవీపీలోని ప్రధాన రహదారి కిక్కిరిసింది. సాయంత్రం వరకూ అంతంతమాత్రంగా ఉన్న భక్త జనం, తర్వాత ఇసుక వేస్తే రాలనంతగా నిండిపోయారు. వీధుల్లో నుంచి ప్రధాన రహదారిపైకి వాహనాలు రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో చాలా వరకూ రద్దీని నియంత్రించగలిగారు. అప్పుఘర్ వద్ద సముద్ర స్నానానికి పోలీసులు అనుమతించడకుండా, ఎన్డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లు అడ్డుగా ఉంటూ బకెట్లతో సముద్ర నీటిని అందించారు. ఆ నీటినే తలపై జల్లుకుని భక్తులు తిరుగుముఖం పట్టారు. సాయంత్రం వరకూ పలువురు దాతలు, సంస్థలు ఏర్పాటు చేసిన ప్రసాదాల కౌంటర్లు ఖాళీగా కనిపించినప్పటికీ, సాయత్రం నుంచి విపరీతమైన రద్దీ ఏర్పడింది. ప్రసాదాలకు క్యూ కట్టారు. ఎంవీపీ కాలనీలోని శ్రీవంశీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అప్పన్న ఆలయ నమూనా సెట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం పదకొండు గంటల నుంచి ప్రారంభించిన ప్రసాద వితరణలో పాతిక రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. తెల్లవారు జాము చివరి భక్తుడి వరకూ పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. లుంబినీ పార్కుకు వచ్చిన భక్తులు సముద్ర నీటిని తలపై జల్లుకుని, కాసేపు పార్కులో విశ్రమించారు. అక్కడ ఉన్న వైద్య శిబిరంలో అవసరమైన వారు మందులు స్వీకరించారు. ఏసీపీ అన్నెపు నర్శింహమూర్తి పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

సేవలో వివిధ సంఘాలు..

వెంకోజీపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి అప్పన్నను స్మరించుకుంటూ సింహాచలం కొండ చుట్టూ బుధవారం గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు వివిధ సంఘాలు, స్వచ్ఛసేవా సంస్థలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంచినీటిని అందజేయడం నుంచి ఆహార పదార్థాలు, తినుబండారాలను పంపిణీ చేయడమే కాకుండా అక్కడక్కడ సింహాద్రి అప్పన్న ప్రతిమలను ఏర్పాటు చేసి వారిలోని భక్తిని మరింత పెంపొందింపజేశారు. కొంత మంది ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గిరి ప్రదక్షికులకు కావాల్సిన వైద్య సేవలను కూడా అందజేశారు. హెచ్‌బీ కాలనీలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సంఘం, సింహాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, టీ, కాఫీ, బిస్కెట్లను అందించారు. ఉత్తరాంధ్ర పోరాట సమితి కార్యదర్శి అజశర్మ, స్టీల్‌ప్లాంట్ సీడబ్ల్యూసీ కార్యదర్శి వి.శ్రీనివాస్ పట్నాయక్, ఇతర ఉద్యోగులు పాల్గొని భక్తులకు వితరణ చేశారు. కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం, శ్రీసద్గురు సాయినాథ వెల్ఫేర్ అసోసియేషన్, కిరణ్మయి మహిళా మండలి ఆధ్వర్యంలో సింహాద్రి అప్పన్న ప్రతిమను ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గిరిప్రదక్షికులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. దీంతో పాటు టీ, బిస్కెట్లు, పులిహార ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పాత వెంకోజీపాలెంలో శ్రీసీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు బిర్యానీ, అంబలి, స్వీట్ కార్న్ వంటివి పంపిణీ చేశారు. సీఎంఆర్ ఆధ్వర్యంలో ఎంఎంటీసీ త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సింహాద్రి అప్పన్న ప్రతిమను ఏర్పాటు చేసి, ప్రసాద వితరణ చేశారు. ఇక్కడే ఓ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో లక్ష కర్పూరం బిళ్లలతో అఖండ హారతిని వెలిగించారు. వీరితో పలువురు యువకులు, హెచ్‌బీ కాలనీ రజక సేవా సంఘం సభ్యులు, మహిళలు భక్తులకు వివిధ తినుబండారాలు, తాగునీరు, చిన్న చిన్న డ్రింక్ బాటిల్స్ పంపిణీ చేశారు.

జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు

గిరిప్రదక్షికులకు అవసరమైన కనీస సౌకర్యాలను జీవీఎంసీ భక్తులకు కల్పించింది. కొత్త వెంకోజీపాలెం శివాలయం వద్ద తాత్కాలిక మరుగుదొడ్లు, హెచ్‌బీ కాలనీ జంక్షన్‌లో విద్యుత్ లైట్లు, మంచినీటి సరఫరా ఏర్పాటు చేశారు.

ఎప్పటికప్పుడు పరిశుభ్రత..

గిరిప్రదక్షికులు తిరిగే ప్రాంతాల్లో భక్తులు సేవా సంస్థలు అందజేస్తున్న ప్రసాదాలు, పానీయాలను తిని, తాగి పడేసిన పేపర్లు, గ్లాసులను ఎప్పటికప్పుడూ పారిశుధ్య కార్మికులు తొలగించి పరిసరాలను శుభ్ర పరిచారు.

కొత్త వెంకోజీపాలెంలో ట్రాఫిక్ సర్దుబాటు

కొత్త వెంకోజీపాలెం జాతీయ రహదారిపై భక్తులు రోడ్డు దాటేందుకు వీలుగా పోలీసులు ట్రాఫిక్ నిలిపి భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ. జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి అప్పన గిరి ప్రదక్షిణను బుధవారం ఉదయం నుంచి భక్తజనం పోటెత్తారు. అంతా భక్తిశ్రద్ధలతో గిరిప్రదర్శన చేసేందుకు తరలి వచ్చారు. అడవివరం, చినగదిలి, శ్రీకృష్ణాపురం తదితర ప్రాంతాల్లో భక్తులకు పలు రకాల ప్రసాదాలు అందించేందుకు వివిధ సంస్థలు ఏర్పాట్లు చేశాయి. పైనాపిల్‌కాలనీలో హైదరాబాద్‌నకు చెందిన కందాల శ్రీనివాస్ కుటుంబానికి చెందిన సుమారు 100 మంది వచ్చి వారు తమ సొంత నిధులతో గిరి ప్రదక్షిణ భక్తులకు ప్రసాదాలు, తాగునీరు గోధుమ హల్వా, దద్దోజనం, మైసూరు బొండాలు వంటివి రాత్రి 10 గంటల వరకు పంపిణీ చేశారు. చేసారు సుమారు 10 సంవత్స రాల నుంచి ఈ విధంగా తాము ప్రసాదాలను అందజేస్తున్నట్టు వారు తెలిపారు. అలాగే వియ్యపు సన్యాసిరావు భువనేశ్వరి దేవీ పేరుతో సంఘాన్ని స్థాపించి సుమారు ఐదు సంవత్సరాల నుంచి దారపాలెం హిల్ వారు ప్రసాదాలను అందించారు.

అలాగే పైనాపిల్ కాలనీలో విశాఖ వుడ్ డెకార్ వెల్ఫేర్ వారు ప్రసాదాలను అందించారు, ముడసర్లోవకు ఎగువ భాగాన గల ఒక సేవా సంస్థ వారు సుమారు 30 సంవత్సరాల నుంచి ప్రసాదాలను వితరణ చేస్తున్నారు. ఆరిలోవ హెల్త్ సిటీలో గల ఆస్పత్రి వారు ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహించి బీపీ, షుగర్ చేసి అవసరమైన గిరి ప్రదక్షిణ భక్తులకు మందులు అందజేశారు. విమ్స్ ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఆరిలోవ ప్రెస్ క్లబ్ వారు గిరి భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు.

సందడిగా సాగర తీరం..

బీచ్‌రోడ్డు, జూలై 9, (ఆంధ్రజోతి) : సింహాచలం గిరి ప్రదక్షిణకు భారీగా తరలి వచ్చిన భక్తులతో ఆర్కే బీచ్ తీరం హోరెత్తింది. సింహాచలం కొండను ప్రదక్షిణకు వచ్చిన భక్తులు సేద తీరడానికి సముద్ర తీరానికి అధిక సంఖ్యలో చేరడంతో తీర ప్రాంతమంతా కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు రావడంతో సముద్ర తీరం ఎటు చూసినా సందడి కనిపించింది. నగరంతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, రాజమం డ్రి తదితర జిల్లాలు, ప్రాంతాల జనం తరలివచ్చారు. వీరిలో అధిక శాతం సముద్రంలో స్నానాలు చేసేందు కు ఆసక్తి చూపారు. తీరం వద్ద పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. సముద్రం లో స్నానాలకు దిగేందుకు ఆసక్తి చూపిన భక్తులకు గజ ఈతగాళ్లు సముద్రంలో పోవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఆర్కే బీచ్ వద్ద వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

భక్తుల కాళ్లకు మర్దన చేసిన సత్యసాయి భక్తులు



ఎంవీపీ కాలనీ : భక్తుల కాళ్లకు మర్దన చేస్తున్న సత్యసాయి సేవా సంస్థ భక్తులు

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులకు కాళ్ల నొప్పులు ఉంటే వారికి కూర్చోబెట్టి కాళ్లకు నూనెతో మర్దన చేసి, శెభాష్ అనిపించుకున్నారు సత్యసాయి భక్తులు. విశాఖ జిల్లా శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ జరిగే వివిధ ప్రాంతాల్లో సత్యసాయి భక్తులు ప్రత్యేక మూలికలతో తయారు చేసిన నూనెతో మహిళల కాళ్లకు మర్దన చేసి, వారికి ఉపశమనం కలిగించారు. ఈ సేవలను ఎమ్మెల్యే గణబాబు అభినందించారు. భక్తులకు మజ్జిగ అందించారు. వివిధ పదాధికారులు, పలు విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- దేశవ్యాప్త సమ్మె బహిరంగ సభలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

సిరిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేలు చెల్లించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలోని భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆలపాలన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం పథకం, వీవోఏ, ఆర్పీ, స్కూల్ శానిటేషన్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆటో, మోటార్, ముఠా, తోపుడుబండ్లు, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ఇన్స్యూరెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కార్మికవర్గాన్ని బానిసలుగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు సంపదను అప్పగించే విధంగా విధానాలు రూపొందిస్తోందని మండి పడింది. కార్మికులకు నష్టం చేసే విధంగా బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను మార్చివేసి 4 లేబర్‌కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్‌కోడ్స్ అమలైతే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కోల్పోతారన్నారు.ఒక్క రోజు సమ్మె చేసినందుకు 8 రోజులు జీతంలో కోత విధించడం, కార్మిక సంఘాల నాయకులను జైలుకు పంపించడం, కార్మిక సంఘాలను రద్దు చేయడం వంటి దుర్మార్గమైన మార్పులకు పాల్పడిందన్నారు. అందుకే సమస్త కార్మికవర్గం ఈ లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని పోరాడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని లేనిపక్షంలో పోరాటం మరింత ఉ ధృతంగా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘం నాయకులు ఎన్.కనకారావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, ఏఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులురాలు ఎం.లక్ష్మి ప్రసంగించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.మన్మథరావు, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అఖిల పక్ష కార్మిక నేతలు

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 32, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 38, పచ్చిమిర్చి 64, కాకరకాయలు 36, బీరకాయలు 44, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండకాయలు 44, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 66, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 45, బద్దచిక్కుడు 50, దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 110, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 44, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

బ్యాగ్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

భక్తుల సేవలో ఎమ్మెల్యేలు



ఎంవీపీ కాలనీ : ప్రసాద వితరణ చేస్తున్న తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

వెంకోజీపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెంలో కస్తూరి మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరి ప్రదక్షికులకు ప్రసాద వితరణ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు పాల్గొని ప్రసాద వితరణ చేశారు. జీవీఎంసీ 16వ వార్డు పాత వెంకోజీపాలెం జంక్షన్ వద్ద శ్రీరాధాకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో టీడీపీ 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, సంఘం అధ్యక్షులు ఒమ్మి ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 18వ వార్డు పరిధిలోని అప్పుఘర్ వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, తనయుడు ప్రతాప్ రుద్ర, కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలారావు పాల్గొన్నారు. భక్తులకు వివిధ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు చోట్ల వాసవీ క్లబ్, భారతీయ స్టేట్ బ్యాంక్ పెన్షనర్స్ క్లబ్, రియల్ ఎస్టేట్ సంస్థలు, స్థానిక వ్యాపార సంస్థలు భక్తులకు ప్రసాదాలను అందించాయి.



ఎంవీపీ కాలనీలో ప్రసాద వితరణ కౌంటర్ల వద్ద భక్తుల కోలాహలం, పర్యవేక్షిస్తున్న పోలీసులు



ఆరిలోవ : పిల్లపాపలతో గిరి ప్రదక్షిణకు వెళుతున్న ఓ కుటుంబం

రెడ్‌క్రాస్ మురళీకి పురస్కారం



గవర్నర్ నజీర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న మురళి

పెదవాల్తేరు, జూలై 9 : (ఆంధ్రజ్యోతి) అనాథ మృతదేహాలకు దహన సంస్కారాలు చేయించడం, మానసిక ఆరోగ్యానికి గురైన వ్యక్తులు, మానసిక దివ్యాంగులను ఆస్పత్రిలో చేర్పడం వంటి సేవలను చేసే రెడ్ క్రాస్ మేనేజర్ ఆవాల మురళీకి అరుదైన పురస్కారం దక్కింది. ఈయన పెదవాల్తేరులోని జీవీఎంసీ అధ్వర్యంలో నడుస్తున్న రెడ్ క్రాస్ హోంలెస్ షెల్టర్ మేనేజర్ వ్యవహరిస్తున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏపీ రెడ్ క్రాస్ సొసైటీ 6వ వార్షిక సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా మురళీకి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రెడ్‌క్రాస్ కోశాధికారి పి.రామచంద్రరాజు, కార్యదర్శి మరి జవహర్‌లాల్, ఏపీ రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులు, ప్రాజెక్టుల కో-ఆర్డినేటర్ బీవీఎస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ శివనాగేంద్ర రెడ్డి, కార్యదర్శి రవికుమార్ సిబ్బంది, తదితరులు మురళీని అభినందించారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి'



మొక్కలు నాటుతున్న డాక్టర్ శ్వేత

ఎంవీపీ కాలనీ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు కనీస బాధ్యతగా మొక్కలను పెంచాలని డాక్టర్ శ్వేత అన్నారు. ఎంవీపీ కాలనీలోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ విద్యా సంస్థలో గ్రీన్ క్లైమెట్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు, అతిధులు మొక్కలు నాటారు. హెడ్ మిస్ట్రెస్ జాస్లిన్, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.


నరసింహనగర్ వద్ద గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

గిరి ప్రదక్షిణకు విశేష స్పందన

» గోవింద నామస్మరణతో నడక » దారి పొడవునా సేవా కార్యక్రమాలు..

» ప్రతి కూడలిలో భక్తులకు భోజన సదుపాయాలు » భక్తుల కాళ్లకు నూనెతో స్వచ్ఛంద సంస్థల మర్దన


కైలాసపురం వద్ద భక్తుల సందడి


మందులు పంపిణీ చేస్తున్న టాస్ ప్రతినిధులు


సీతమ్మధార వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా డివైడర్‌పై భోజనం చేస్తున భక్తులు


సీతమ్మధారలో సీఎంఆర్ ఏర్పాటు చేసిన మందిరం వద్ద దండాలు పెడుతున్న భక్తులు

అక్కయ్యపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు చేస్తున్న గిరిప్రదక్షిణకు విశేష స్పందన లభిస్తోంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు గిరి ప్రదక్షిణకు విచ్చేసి వారి భక్తిని చాటుకున్నారు. నరసింహనగర్, సత్యసాయినగర్, శ్రామికనగర్, సింగాలమ్మపురం, కైలాసపురం ప్రాంతాల మీదుగా భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ చేశారు. ఈ ప్రాంతాల్లో దారి పొడుగునా భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసుపత్రుల ప్రతినిధులు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు, వాటర్ బాటిళ్ళు ఫ్రూట్స్, బాదం మిల్క్ వస్తువులు పంపిణీ చేశారు.

మందుల పంపిణీ

కంచరపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం పరిసర ప్రాంతాల గుండా గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణతో కొనసాగింది.కైలాసపురం,బర్మాక్యాంప్,కప్పరాడ,ఎన్‌జీజీవోస్ కాలనీల్లో తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీమయంగా మారింది.భక్తులకు అడుగడునా జీవీఎంసీ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు,ప్రజలు ఏర్పాటు చేసిన మంచి నీరు,ప్రసాదం,మందుల పంపిణీ జరిగింది.సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బ్యాచ్‌లు,బ్యాచ్‌లుగా గోవింద్ నామస్మరణ చేసుకుంటా ప్రదక్షిణ చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది.టాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బర్మాక్యాంప్ దగ్గర భక్తులకు మోకాళ్ల ,పాదాలు నొప్పులుకు స్ప్రేలు,జండుబామ్స్,మందులను పంపిణీ చేశారు.

స్వచ్ఛంద సేవలు

సీతమ్మధార, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గిరి ప్రదక్షిణలో భక్తులు ఎండని కూడా లెక్క చేయకుండా బుధవారం మధ్యాహ్నం కాలుతున్న ఎండలోనే నడిచారు. అదే విధంగా భక్తులకు ఇచ్చిన స్వామి వారి టోపీలను వేసుకొని కొంత మంది, గొడుగులు వేసుకొని, తలపై టవల్, చున్ని, బ్యాగ్‌లు వేసుకొని ప్రదక్షిణలు చేశారు. సీతమ్మధార రహదారిలో పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు పలువురు దాతలు ప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ తదితర ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. భక్తులకు సీతమ్మధార కూడలిలో జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా భావంతో వేడి బాదంపాలు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించే విధంగా సీఎంఆర్ ఆధ్వర్యంలో సీతమ్మధారలో ఏర్పాటు చేసిన వరహా లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం భక్తులను ఆకట్టుకుంది. కాలినడకన వచ్చిన భక్తులు అక్కడ స్వామి వారిని దర్శించుకొని ప్రక్కన సీఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదాల స్టాల్‌లో భక్తులకు ప్రసాదం అందచేశారు. మధ్యాహ్నం నుంచి పానీయాలతో పాటు పలు రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సీఎంఆర్ అధినేత మావురి వెంకటరమణ సతీమణి పద్మావతి ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ ప్రతినిధి మాడ, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

నీళ్ళు సింహాద్రి అప్పన్నవి.... కాసులు జీవీఎంసీ సిబ్బందికి

అక్కయ్యపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పేరు సింహాద్రి అప్పన్నది... కాసులు మాత్రం జీవీఎంసీ సిబ్బందికి. జీవీఎంసీలో సిబ్బంది డబ్బులు దండుకోవడానికి దేవుడికి కూడా భయపడడం లేదు. గిరి ప్రదక్షిణ పేరుతో జీవీఎంసీ నీటిని తీసుకొచ్చి బహిరంగ మార్కెట్లో ప్రైవేటు కాంట్రాక్టర్లకు అమ్ముకుంటూ పబ్లిక్‌గా దొరికిపోయారు. జీవీఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ చైతన్య ఆరు వేల లీటర్ల నీటిని బుధవారం ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అమ్ముకున్నాడు. ఇదే వ్యవహారంపై ఆయనను ప్రశ్నించగా ఈపీడీసీఎల్ అధికారులు ఆదేశాలతోనే నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆ వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను ప్రజలు నిలదీయగా ఏఈ సుమన్ ఆదేశాలతోనే నీటిని సరఫరా చేస్తున్నట్లు బదులిచ్చారు. అయితే జీవీఎంసీ నుంచి గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉచితంగా నీటిని సరఫరా చేయమని అధికారుల ఆదేశాలను తన జేబులో డబ్బులు నింపుకోవడానికి బహిరంగ మార్కెట్లో నీటిని విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీనిపై జీవీఎంసీ అధికారులు దృష్టి సారించి విచారణ జరిపితే మరిని వాస్తవాలు బయటకు వస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ చైతన్య విద్యా సంస్థల దాతృత్వం



సీతమ్మధార, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి గిరి ప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు సేవలను అందించే విధంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బిఎస్ రావు స్ఫూర్తితో బి.కళ్యాణ్ చక్రవర్తి మెమోరియాల్ ట్రస్ట్, కె. సాయిభార్గవ్ మెమోరియాల్ ట్రస్ట్ సంయుక్తంగా సీతమ్మధారలో ఉచితంగా మజ్జిగ, బిస్కెట్లు, క్యాండీలు, రవ్వకేసరి, భక్తులకు నొప్పి నివారణ మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కెవి రమణ, ప్రిన్సిపాల్, ఏఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

(5వ పేజీ తరువాయి)

ఫలహారాలు, పండ్లు, పానీయాలు అందించారు. ఎవరికీ ఆకలి దప్పిక లేకుండా చేశారు. కాళ్ల నొప్పులతో మార్గం మధ్యంలో కూలబడిపోయిన వారికి సత్య సాయి సేవా సంస్థ సభ్యులు ఆప్యాయంగా ఆయుర్వేద తైలం రాసి, మసాజ్ చేసి పునరుత్తేజం కల్పించారు.

ఏఐ సాయంతో భక్తుల సంఖ్య లెక్కింపు

ఏటా గిరి ప్రదక్షిణకు ఎంత మంది భక్తులు వచ్చారనేది ఒక అంచనాగా చెప్పేవారు. గత ఏడాది నాలుగు లక్షల మంది పాల్గొనగా ఈసారి ఐదు లక్షల మంది వస్తారని భావించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. బందోబస్తు, భక్తుల భద్రత కోణంలో గిరి ప్రదక్షిణ మార్గం 32 కి.మీ. పొడవునా ఈసారి సీసీ కెమెరాలు పెట్టారు. ముఖ్యమైన జంక్షన్లలో కొన్నింటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. మనుషుల ముఖాలను గుర్తు పట్టే విధంగా చేశారు. దాంతో గిరి ప్రదక్షిణలో ఎంత మంది పాల్గొన్నారనేది కచ్చితంగా తెలుసుకునే అవకాశం ఏర్పడింది. పోలీసులు, జీవీఎంసీ అధికారులు కలిసి ఈ వ్యవస్థను ఏర్పాటుచేశారు.

ట్రాఫిక్ జామ్

గిరి ప్రదక్షిణకు ఇబ్బందులు లేకుండా పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. అయితే శివారు ప్రాంతాలతో పాటు సాయంత్రం నుంచి జాతీయ రహదారిపైనా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేపగుంట జంక్షన్ పద్మవ్యూహంగా మారిపోయింది. హనుమంతవాక జంక్షన్, వెంకోజీపాలెం, ఎన్ఏడీ జంక్షన్‌లలో కూడా వాహన చోదకులు ఇబ్బందిపడ్డారు.

ఎన్ని పనులు ఉన్నా...

గడిచిన ఆరేళ్లుగా గిరి ప్రదక్షిణకు వస్తున్నా. తొలిసారి వచ్చినప్పుడు స్వామికి నా కష్టాన్ని చెప్పుకున్నా. నా మొర విన్న స్వామి దాని నుంచి నన్ను గట్టెక్కించారు. అప్పటి నుంచి స్వామిని బలంగా విశ్వసించడం మొదలు పెట్టాను. అందుకే ఎన్ని పనులు ఉన్నా ఏటా గిరి ప్రదక్షిణకు వస్తుంటాను.

- వెలువల వీర వెంకటరమణ, అన్నవరం

జిల్లా నెట్‌బాల్ జట్టు ఎంపికలు నేడు

విశాఖపట్నం స్పోర్ట్స్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా సీనియర్ పురుషులు, మహిళల నెట్‌బాల్ జట్టు ఎంపికలు గురువారం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు గోపీకృష్ణ ఫోన్:93939 96660లో సంప్రదించాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైనవారు కృష్ణా జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు.

పాఠశాలకు బీరువాల వితరణ


ప్రధానోపాధ్యాయినికి బీరువా తాళాలు అందిస్తున్న ఎస్‌బీఐ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు ఎస్‌బీఐ రీజనల్ ఆఫీస్-2 చీఫ్ మేనేజర్ ఎల్.అశోక్‌కుమార్ రెండు బీరువాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారికి బీరువా తాళాలను అందించారు. బ్రాంచ్ మేనేజర్ ఎం.మల్లిఖార్జునరావు, చీఫ్ అసోసియేట్ ఎ.యుగంధర్, సీనియర్ ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు, సీఆర్పీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాధవధార/కంచరపాలెం, జులై 9 (ఆంధ్రజ్యోతి): ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్-2 ఎస్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు. ఎస్ఎస్‌టీఎల్ మాధవధార సబ్‌స్టేషన్ పరిధిలోని తెన్నేటినగర్, కళింగనగర్, సీతన్నగార్డెన్స్ ఫీడర్ల పరిధిలో పనులు చేపట్టనున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. మాధవధార బస్టాప్ ప్రాంతం, గాయత్రి విద్యామందిర్ రోడ్డు, కళింగనగర్ నుంచి దిగువ వాటర్ ట్యాంక్ రోడ్డు, ఎంఎన్ఆర్ పార్క్, మాధవస్వామి పుణ్యక్షేత్రం పరిసరాల్లో సరఫరా ఉండదన్నారు.

కంచరపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 11న మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. లోకోషెడ్ ఫీడర్ పరిధిలోని చాకలి గెడ్డ, ఆశవానిపాలెం, దయానంద నగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మురళీనగర్ వద్ద కోలాహలం


మురళీనగర్ వద్ద ప్రసాదాల పంపిణీ

మురళీనగర్, జులై 9 (ఆంధ్రజ్యోతి): సింహాచలం గిరిప్రదక్షిణకు వెళ్తున్న భక్తుల కోలాహలంతో మురళీనగర్ వద్ద సందడి నెలకొంది. భక్తులు పోటెత్తారు. ఆలయం దగ్గరి తొలిపావంచా నుంచి బయలు దేరిన భక్తులు తిరిగి నగర ప్రాంతాల మీదుగా ఊర్వశిజంక్షన్, మురళీనగర్, మాధవధార, ఎన్ఏడి ప్రాంతాల నుంచి కాలినడక సాగించి సింహాచలం చేరారు. 32 కిలోమీటర్ల సుదీర్ఘ కాలి నడకలో అలసిన యాత్రికులకు దేవస్థానం, జీవీఎంసీ సహా స్వచ్ఛందంగా పలువురు అన్న పానీయాల్ని అందించారు. 51వవార్డు 48ఎ బస్ రూట్ మీదుగా చేరిన భక్తులకు వార్డు కార్పొరేటర్ ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదాలను నగర వైసీపీ అధ్యక్షుడు కెకె.రాజు అతిథిగా హాజరై భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

ప్రజావేదిక డిమాండ్


సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల నేతలు

అల్లిపురం, జులై 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లో బస్తర్ ఐ.జి .సుందర్ రాజ్ మావోయిస్టులను ఉద్దేశించి 'లొంగిపొండి లేకుంటే చంపేస్తామ'ని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టు పార్టీలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల వేదిక నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న హత్యాకాండను అపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అటవీ సంరక్షణ చట్టం 2006 పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ యాక్ట్ పీసా యాక్ట్ అన్నింటినీ బుట్టదాఖలు చేసి అడవుల నుంచి ఆదివాసీలను బయటకు గెంటేసే కుట్రను కేంద్రప్రభుత్వం చేస్తుందని దీనికి ఆపరేషన్ కగార్ అని పేరు పెట్టి చేస్తున్న మారణకాండపై ప్రజాస్వామిక వాదులు గొంతువిప్పాలని ప్రజాసంఘాల వేదిక డిమాండ్ చేసింది. సమావేశంలో పాత్రపల్లి చంద్రశేఖర్, ఎం.లక్ష్మి, అత్తిలి విమల, లలిత, పద్మ, కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

అద్భుత కల్పనల కళాపూర్ణోదయం


మాట్లాడుతున్న డాక్టర్ సూర్యారావు

సీతంపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): విజయనగర సామ్రాజ్య కాలం నాటి ప్రబంధాల్లో విశిష్టమైనది పింగళి సూరన కళాపూర్ణోదయం, అద్భుత కల్పనం కళాపూర్ణోదయమని ప్రముఖ విశ్లేషకులు, రచయిత డాక్టర్ డివి సూర్యారావు పేర్కొన్నారు. సీతంపేట రాజేంద్రనగర్‌లో గల ప్రిజమ్ కళాశాల్లో సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమంలో భాగంగా కళాపూర్ణోదయంపై చర్చ నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ డివి సూర్యారావు మాట్లాడుతూ సంస్కృత కావ్యాల్లో, పురాణ ఇతిహాసాల్లో కళాపూర్ణోదయంపై విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవిఎస్ మూర్తి, ద్విభాష్యం రాజేశ్వరరావు, డాక్టర్ సూరపనేని విజయకుమార్, సిహెచ్ చినసూర్యనారాయణ, భాగవతుల సత్యనారాయణ మూర్తి, కుప్పిలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ యోచన మంచిదికాదు

మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ



సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

డాబాగార్డెన్స్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం చూడటం మంచిదికాదని, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రజలకు సరైన జవాబుదారీతనం కలుగుతుందని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ అన్నారు. బుధవారం సాయంత్రం ఎల్ఐసీ బిల్డింగ్ ఆవరణలో దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ఐసీఈయూ విశాఖపట్నం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగాలను, బ్యాంకులు, ఎల్ఐసీ, జీఐసీ, స్టీల్‌ప్లాంట్‌తో పాటు అనేక రంగాలను ప్రైవేటీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీమాలో ఎఫ్‌డీఐని 100 శాతం పెంచాలనే ప్రతిపాదన దేశానికి, పాలసీదారుల ప్రయోజనాలకు హానికరమన్నారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్‌టీ మరో ప్రజా వ్యతిరేక చర్య అన్నారు. కార్మిక చట్టాలను 4 కార్మిక కోడ్‌లుగా సవరించడమనేది కార్మికులను బానిసత్వంలోకి నెట్టడమేనన్నారు. వెంటనే ఓపీఎస్ అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీఈయూ అధ్యక్షురాలు ఎం.కామేశ్వరి, కార్యదర్శి జి.వరప్రసాద్, మీడియా ఇన్‌చార్జ్ ఎ.రామకృష్ణ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా పలు ప్రాంతాల్లో కార్మికులు నినదించారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: పాలమరశెట్టి


శివనగర్ కాలనీలో మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు

మద్రిపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 53వ వార్డు పరిధి శివనగర్ కాలనీలో 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అవలుచేసిన సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సీఎం అమలు చేస్తున్నారన్నారు. బలహీనవర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తుందన్నారు. మాజీ కార్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి, నాయకులు డీవీశ్రీను, కంచరాన శ్రీనివాసరావు, కోన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్టర్ పట్టాభిరామ్ మృతికి సంతాపం


డాక్టర్ పట్టాభిరామ్ చిత్రపటం వద్ద ప్రముఖుల నివాళి

సీతంపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ సంస్మరణ సభను బుధవారం నిర్వహించారు. ఆయన అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భరణికాన రామారావు, కె.విజయకుమార్, నరవ ప్రకాశరావు, డాక్టర్ కెవిఎస్ మూర్తి, కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పట్టాభిరామ్ చిత్రపటంపై పూలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.వి. పట్టాభిరామ్‌తో తమకున్న అనుభవాలను వక్తలు గుర్తుచేసుకున్నారు.

జడ్పీ చైర్‌పర్సన్‌కు షాక్

(5వ పేజీ తరువాయి)

చైర్‌పర్సన్ సుభద్ర వ్యవహారశైలితోనే ఆమెపై తిరుగుబాటు చేయాల్సి వచ్చిందని సభ్యులు చెబుతున్నారు. జడ్పీ సమావేశ మందిరం బయట రోలుగుంట జడ్పీటీసీ సభ్యురాలు పోతుల రమణమ్మ 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 20 శాతం చైర్‌పర్సన్ తనకు నచ్చిన వారికి కేటాయిస్తున్నారని, అయితే ఈ విషయం తమకు కనీసం చెప్పడం లేదని ఆరోపించారు. జిల్లాకు సాధారణ నిధులు ఏ మేరకు విడుదలయ్యాయి?, వాటిలో ఏఏ పద్దుల కింద ఎంత ఖర్చుచేశారు అనే వివరాలు రహస్యంగా ఉంచుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జడ్పీ కార్యాలయంలో సమావేశాలకు వచ్చే మహిళా సభ్యులకు కనీసం శుభ్రమైన మరుగుదొడ్లు కూడా లేవన్నారు. జడ్పీటీసీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి ఈ ఏడాది సెప్టెంబరు 24 నాటికి నాలుగు సంవత్సరాలవుతోందని, తమకు కనీస మర్యాద, గౌరవం లేవని మునగపాక జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ ఆరోపించారు. సెప్టెంబరు 24వ తేదీ తరువాత అవిశ్వాసం ప్రతిపాదిస్తామన్నారు. బుధవారం సమావేశానికి మైదాన ప్రాంతంలో 18 మంది, ఏజెన్సీలో నలుగురు హాజరుకాలేదు. వారిలో ఇద్దరు వైస్ చైర్మన్లు బీవీ సత్యవతి, సుంకరి గిరిబాబు ఉన్నారు. కాగా విశాఖ జిల్లాలో 39 మంది జడ్పీటీసీ సభ్యులు ఉండగా ఇద్దరు మృతిచెందారు. మరొకరు రాజీనామా చేశారు. చైర్‌పర్సన్‌ను మినహాయిస్తే ప్రస్తుతం 35 మంది సభ్యులు ఉన్నారు. అందులో టీడీపీ, సీపీఎంలకు ఒక్కొక్క సభ్యుడు ఉన్నారు. అవిశ్వాసం ప్రతిపాదించాలంటే 21 మంది సభ్యుల మద్దతు ఉండాలి.

బటర్‌ఫ్లై పార్కు స్థలం బదలాయింపుపై స్టే

(5వ పేజీ తరువాయి)

పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావుకు ఇచ్చి, వారి స్థలాన్ని జీవీఎంసీ తీసుకొనేందుకు అనుమతిస్తూ ఈ ఏడాది మే 13న పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ జనసేన కార్పొరేటర్ పీవీఎల్ఎన్ మూర్తియాదవ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిల్ బుధవారం విచారణకు రాగా సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ...పార్కు స్థలాన్ని ఇతర అవసరాల కోసం వినియోగించడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమన్నారు. పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులతో పరస్పర మార్పిడి చేసుకొనే నిర్ణయాన్ని అధికారులు గతంలో వెనక్కి తీసుకున్నారన్నారు. తాజాగా భూమార్పిడికి అనుమతిస్తూ మే 13న పురపాలక శాఖ ప్రొసీడింగ్స్ ఇచ్చిందన్నారు. అందులో ఎలాంటి కారణాలు పేర్కొనలేదన్నారు. ప్రైవేటు వ్యక్తులకు మేలు చేసేలా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు.

కదం తొక్కిన కార్మికులు

(5వ పేజీ తరువాయి)

శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆటో, మోటార్, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, కనీస పెన్షన్ రూ.9,500 ఇవ్వాలన్నారు. సమ్మెకు సీపీఎం, సీపీఐ, ఇతర వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాలు కూడా పాల్గొన్నాయి.

పొర్లుపాలెం రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే

(5వ పేజీ తరువాయి)

చేయడంపై 'కూటమి నేత మాస్టర్ ప్లాన్' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది. అవసరం లేకపోయినప్పటికీ అస్మదీయులైన వారికి టీడీఆర్‌లను ఇచ్చేందుకు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు దిద్దుబాటు చర్యలపై దృష్టిసారించారు. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన 20 రహదారుల్లో అత్యవసరంగా విస్తరించాల్సిన వాటిని పక్కనపెట్టి గంటకు పది వాహనాలు మించి తిరగని రోడ్డును ఆగమేఘాల మీద విస్తరించాల్సిన అవసరం ఏమొచ్చింది?, రైల్వే ట్రాక్ కారణంగా రోడ్డు డెడ్ ఎండ్ అవుతున్నందున భవిష్యత్తులో అటువైపు నివాసాలు గానీ, పరిశ్రమలుగానీ వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా ఎందుకు విస్తరించాలని నిర్ణయించారు?...వంటి ప్రశ్నలకు టౌన్‌ప్లానింగ్ అధికారుల వద్ద సమాధానం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఆ రోడ్డును విస్తరణ జాబితాలో చేర్చాల్సి వచ్చిందని చెబుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పడానికి సాహసించలేకపోతున్నారు. అయితే రోడ్డు విస్తరణకు ఆర్‌డీపీ ఇప్పటికే పూర్తయినా ఇంకా ఆమోదం పొందలేదని, నంబర్ కూడా జారీకాలేదు కాబట్టి, ప్రతిపాదనను ఇప్పుడు నిలిపివేసేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో తమ తప్పులేకుండా రోడ్డు విస్తరణను నిలిపేసేందుకు వీలుగా ఆ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలో ఉంది?, గంటకు ఎన్నివాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి?, భవిష్యత్తులో ట్రాఫిక్ ఏ స్థాయిలో పెరిగే అవకాశం ఉందనే విషయాలను తెలుసుకునేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సర్వే చేయాలంటూ ట్రాఫిక్ పోలీసులను కోరాలని టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు. రెండు, మూడు రోజుల్లో ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాయనున్నట్టు జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు.

కరాటేలో కోరాడ సుమన్ ప్రతిభ



గాజువాక, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : శ్రీలంకలో ఇటీవల జరిగిన సౌత్ ఏషియన్ కరాటేలో గాజువాక ప్రాంతానికి చెందిన కరాటే సీనియర్ కోచ్, మాస్టర్ కోరాడ సుమన్ అరుదైన ఘనత సాధించారు. ఈ పోటీల్లో వివిధ దేశాల నుంచి 187 మంది మాస్టర్‌లు పాల్గొనగా, భారతదేశం నుంచి 48 మంది హాజరయ్యారు. వీరిలో సుమన్ ఏషియన్ కరాటే కుమిటీ, కాటా విభాగాల్లో డిప్లొమో సర్టిఫికెట్లులను సాధించారని రాష్ట్ర స్టేట్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

కేకే లైనులో రైల్వే జీఎం తనిఖీలు

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): తూర్పుకోస్తారైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం కేకే లైను-2లో తనిఖీలు చేశారు. ఇటీవల జరతి, మల్లిగూడ స్టేషన్ల మధ్య కొండ చరియలు విరిగిపడిన ప్రాంతంలో చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించారు. అక్కడి యార్డులు, ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, పాయింట్లు, క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లను పరిశీలించి భద్రతా అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం అక్కడ నుంచి విండో ట్రైలింగ్ చేసి కొరాపుట్-రాయగడ లైనులో వంపులు, వంతెనలు, సొరంగాలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణను తనిఖీ చేశారు. అలాగే లెల్లిగుమ్మ-రౌలి మధ్య గల ప్రధాన వంతెన, కాకిరిగుమ వద్ద సైడింగ్‌ను పరిశీలించారు. జగదల్‌పూర్-కొరాపుట్ లైనులో ట్రాక్, స్టేషన్లు, యార్డులతోపాటు పాయింట్లు, క్రాసింగ్‌లు, వంతెనలు పరిశీలించి భద్రత చర్యల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో డీఆర్ఎం లలిత్ బొహ్రా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై శ్రామిక్ కాంగ్రెస్ ధర్నా



విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తూర్పుకోస్తారైల్వే శ్రామిక్ కాంగ్రెస్ బుధవారం ధర్నా నిర్వహించింది. రైల్వే కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ ధర్నాలో యూనియన్ నాయకులు సంపత్‌కుమార్, టి.వి.మౌలీశ్వరరావులు మాట్లాడారు. కొత్త పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) రద్దు, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణ, 8వ వేతన సవరణ ఖరారు చేయడం, కొత్త పోస్టుల సృష్టిపై నిషేధం ఎత్తివేయాలన్న డిమాండ్లు వినిపించారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాలకు స్వస్తి చెప్పడం, వివిధ విభాగాల్లో ఉద్యోగుల సదుపాయాలను మెరుగుపరచడం, సీఆర్ఎస్‌ను వేగవంతం చేసి కేటగిరీల వారీగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే అధికారులకు

గాజువాక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే పల్లా సింహాచలం, మేయర్ పీలా
- పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఆటోనగర్,జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గాజువాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పలు ప్రణాళికలను సిద్ధం చేశామని, మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ 71వ వార్డులోని పలు గ్రామాల్లో బుధవారం కార్పొరేటర్ రాజాన రామారావు అధ్యక్షతన రూ.80 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులతో పాటు పలు అభివృద్ధి పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విశాఖ నగరాభివృద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు. గాజువాకను ప్రగతిపథంలో పరుగులు తీయిస్తామన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. స్టీలుప్లాంటు ప్రైవేటీకరణను ఆపామనీ, విశాఖకు పలు కర్మాగారాలను తీసుకొచ్చి, యువతకు ఉద్యోగ భద్రతను కల్పిస్తామన్నారు.




71, 86వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాస్, ఎమ్మెల్యే పీలా శ్రీనివాస్, పాల్గొన్న కూటమి పార్టీ నేతలు

మేయర్ పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ప్రజలు విసిగి పోయారనీ, అభివృద్ధిలో రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి పోయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చా విజయకుమార్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, బొండా జగన్, రౌతు శ్రీనివాసరావు, పీవీఎస్ పాత్రుడు, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, పులి వెంకటరమణా రెడ్డి, పప్పు శంకరరావు, ప్రతాపరావు శ్రీనివాసరావు, కట్టా పద్మ, బొడ్డేడ నాయుడు, రాజారావు, పాల రమణ, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

68వ వార్డులో 2.36 కోట్లతో అభివృద్ధి పనులు..

అక్కిరెడ్డిపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 68వ వార్డు పరిధిలోని అక్కిరెడ్డిపాలెంలో రూ.2.36 కోట్లతో చేపట్టనున్న కాలువలు, రహదారులు, అవుట్‌లెట్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు బుధవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, గ్రేటర్ విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలోని అన్ని వార్డులలోను మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులలో జరిగే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలు వినియోగించుకునేలా అధికారులు, కాంట్రాక్టర్‌లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుడివాడ అనూష, గంధం శ్రీనివాసరావు, టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు వార్డు నాయకులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, సంద్రాన నూకరాజు, ఈటి శ్రీను, శీరం రాజేష్, గుంటూరు మూర్తి, వరదాడ రమణ, షాలిని, అలమండ రాజు, అక్కిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరి మాతగా కుంచుమాంబ



కూర్మన్నపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : జీవీ ఎంసి 86వ వార్డు కూర్మన్నపాలెం ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ కుంచుమాంబ అమ్మవారికి బుధవారం వివిధ కూరగాయలు, పండ్లతో శాకాంబరీ మాతగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యహవచనం,రక్ష సూత్ర ధారణ,ఉత్సవ సంకల్పం, మండపారాధనలు, పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. భక్తులు అమ్మ వారికి ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు.పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి అమ్మవారికి దర్శించుకున్నారు. మహిళలు సామూహిక లలిత సహస్ర నామ పారాయణం, అమ్మవారి భక్తి గీతాలను ఆలపించారు. కుంకుమ పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు పద్మజ, కనక దుర్గ, కొల్లి సునీత, శ్రీనివాస రావు, జ్యోతిర్మయి, ధనలక్ష్మి, శివ రామకృష్ణ, త్రిమూర్తులు, కర్రి ఈశ్వరరావు, తుంపాల శ్రీను, పరదేశి పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

గాజువాక, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ గాజువాక జోన్ సుందరయ్యా కాలనీలో 2వ ఎంజీడీలో మంచి నీటి శుద్ధి కర్మాగారంలో పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టనున్నందున గురువారం జీవీఎంసీ 75వ వార్డులో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ నీటి విభాగం అధికారులు తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ).
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ.
- **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 33, వంకాయలు(తెలుపు) 42,వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 38, పచ్చిమిర్చి 68, కాకరకాయలు 36, బీరకాయలు 45, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండకాయలు 46, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 66, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 45, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 85, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 110, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 78, గోరుచిక్కుడు 44, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాల కూర 4, తోటకూర 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	(వంద - రూ.లలో)
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

కార్మికవర్గ ఐక్యత విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర

- అఖిల పక్ష కార్మిక సంఘ నేతల ఆగ్రహం
- పలు సంస్థల ఎదుట నిరసన ర్యాలీలు
- కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు



అక్కిరెడ్డిపాలెం : భెల్ హెచ్‌పీవీపీ మెయిన్‌గేటు ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులు



గాజువాకలో ర్యాలీ చేస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాలు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): దేశంలో కార్మికుల హక్కులను కాలరాసి, కార్మిక వర్గ ఐకమత్యాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు మండిపడ్డారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా బుధవారం ప్లాంట్ అడ్మిన్ భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో వీలీనం చేయాలని, ఉక్కు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని, తొలగించిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.ఆదినారాయణ, కేఎస్ఎన్ రావు, పీవీ రమణమూర్తి, జె.రామకృష్ణ, కారు రమణ పాల్గొన్నారు.

గాజువాకలో..

గాజువాక, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని గాజువాక ప్రాంత అఖిలపక్ష కార్మిక నాయకులు ఆరోపించారు. దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు గాజువాకలో సంఘటిత, అసంఘటిత కార్మికులతో పాతగాజువాకలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కేఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మన దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. కార్యక్రమంలో డి.రమణ, కిరీటం, లోకేష్, నమ్మి రమణ, గొలగాని అప్పారావు, అవతారం, రాజు, తాతారావు పాల్గొన్నారు.

అలాగే గాజువాక ఎల్ఐసీ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రత్నకుమార్, జయశ్రీ, కుమార్‌రెడ్డి, ఈ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమ్మె పాక్షికం

అక్కిరెడ్డిపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా భెల్ హెచ్‌పీవీపీలో బుధవారం పలు కార్మిక సంఘాల నేతలు సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకుల్లో అధికారులు మినహా ఉద్యోగులు పూర్తి స్థాయిలో సమ్మెలో పాల్గొన్నారు.

భెల్ హెచ్‌పీవీపీలో గుర్తింపు కార్మిక సంఘంతో పాటు సీఐటీయూ, ఇంటక్ నాయకులు కర్మాగారానికి ఉన్న రెండు ప్రధాన ద్వారాల వద్ద బుధవారం ఉదయం నుంచి జెండాలు పట్టుకొని సమ్మెలో పాల్గొన్నారు. విధులకు హాజరవుతున్న కార్మికులు, అధికారులు, తాత్కాలిక కార్మికులను సమ్మెలో పాల్గొన్న నేతలు గేట్ల వద్ద అడ్డుకోవడంతో వారు కొంతసేపు అక్కడే నిలిచిపోయారు.

దీంతో ఏజీఎం (హెచ్ఆర్) ఎస్.లీల గేటు వద్దకు వచ్చి విధులకు హాజరయ్యే కార్మికులు, అధికారులను కర్మాగారంలోకి పంపాలని కోరడంతో కొంత సమయం తరువాత నిరసనకారులు వారిని లోపలకు విడిచిపెట్టారు. బుధవారం కర్మాగారంలో 80 శాతానికి మించి కార్మికులు విధులకు హజరైనట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు ఎస్.సాహు, బొండా బాబూరావు, కొల్లి దేముడు, జీటీపీ ప్రకాష్, సనపల జగన్నాథరావు, పీవీఎస్ రాజు, టెక్కలి భాస్కరరావు, వారాడ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ భక్తులతో కిక్కిరిసిన రహదారులు

• గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్ • తండోపతండాలుగా జనం • అడుగడుగునా సేవాతత్పరత • ఆహార వితరణలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు • భక్తులకు తైలమర్దన



వేపగుంట కూడలిలో బుధవారం రాత్రి స్తంభించిన వాహనాలు



ఆహార వితరణలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



గోపాలపట్నం బంక్ కూడలి నుంచి సింహాచలం వైపు భక్తులు

వేపగుంట/ఎన్ఏడీ జంక్షన్/గోపాలపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులు, వాహనాలతో వేపగుంట, ఎన్ఏడీ జంక్షన్, గోపాలపట్నం రహదారులు బుధవారం రోజంతా కిక్కిరిసి కనిపించాయి. ఎక్కడికక్కడ వాహనాలు గంటల తరబడి స్తంభించాయి. రోడ్డు దాటడానికి అష్టకష్టాలు పడ్డారు. గోపాలపట్నం, పెందుర్తి నుంచి వచ్చే వాహనాలు వేపగుంట మీదుగా సింహపురి కాలనీ, గోశాల జంక్షన్‌కు వెళ్లేలా మార్గం నిర్దేశించారు. ప్రత్యామ్నాయ రహదారుల నుంచి, గోపాలపట్నం పెట్రోల్ బంకు నుంచి ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్ మీదుగా ఎటువంటి వాహనాలు అనుమతించలేదు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు ఒక్కసారిగా వాహనాలు రావటంతో ట్రాఫిక్ స్తంభించింది. క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ అధికారులు అధికంగా శ్రమపడాల్సి వచ్చింది. మధ్యాహ్నం 3 గంటల తరువాత నుంచి గోపాలపట్నంప్రధాన రహదారికి భక్తుల తాకిడి పెరగడం, నగరం నుంచి సింహాచలం, పెందుర్తి వెళ్లే వాహనాలన్నీ బంక్ కూడలి మీదుగా వేపగుంట మార్గానికి మళ్లించడంతో ఊపిరాడని పరిస్థితి నెలకొంది. వాహన చోదకులు కొత్తపాలెం, నరవ, అమృతపురం గ్రామాల మీదుగా సబ్బవరం చేరుకున్నారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడం, శ్రీకాకుళం-విశాఖపట్నం జాతీయ రహదారిలో రాకపోకలకు ఆంక్షలు ఉండటంతో ఈ రెండు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు రైలు మార్గం నుంచి సింహాచలం రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. భక్తులు, సాధారణ ప్రయాణికుల రాకపోకలతో సింహాచలం రైల్వే స్టేషన్ కిటకిటలాడింది. రాకపోకల నియంత్రణతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పలువురు వలంటీర్లను కూడా ట్రాఫిక్ నియంత్రణకు నియమించారు. గిరి ప్రదక్షిణకు తరలివచ్చిన భక్తుల సేవలో పలు స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు పాలుపంచుకున్నారు. గోపాలపట్నం ప్రధాన రహదారి, బంక్ కూడలి, కొండవాలు ప్రాంతాల్లో భక్తులకు తేనీరు, అల్పాహారం, ఔషధాలు స్వచ్ఛందంగా అందజేశారు. సత్యసాయి సేవా సంస్థ సభ్యులు అలసిన భక్తుల కాళ్లకు తైలంతో మసాజ్ చేశారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు నివాసం వద్ద ఆయన తనయుడు మౌర్య సింహ భక్తులకు ప్రసాద వితరణ చేశారు.బాజీజంక్షన్ వంశీ సూపర్ మార్కెట్ వద్ద 24 గంటలూ అల్పాహారం, టీ, భోజనాలను వరలక్ష్మీ ఆటోయూనియన్ సభ్యులు సమకూర్చారు.



కార్మిక సమ్మెతో హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద నిలిచిపోయిన ట్రాఫిక్



హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

కార్మిక సమ్మె విజయవంతం

పాల్గొన్న వేలాది మంది.. పరిశ్రమలలో నిలిచిన పనులు

మల్కాపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం చేపట్టిన కార్మిక సమ్మె విజయవంతమైంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లేబర్ కోడ్స్‌ను నిరసిస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె అన్ని పరిశ్రమలలో శతశాతం విజయవంతమైంది. కార్మిక సంఘాల నాయకులు బృందాలుగా విడిపోయి ఉదయం 6 గంటలకే హెచ్‌పీసీఎల్ మెయిన్‌గేటు, లేబర్ గేటు, కల్యాణి గేటు, హెచ్‌పీసీఎల్ రఫ్ గేటు, షిప్‌యార్డు మెయిన్ గేటు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ గేటు వద్ద సమ్మెకు దిగారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిశ్రమల పరిసరాలను నినాదాలతో హోరెత్తించారు. హెచ్‌పీసీఎల్ మెయిన్ గేటు, లేబర్ గేటు వద్ద దాదాపు 5 వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కారణంగా రామకృష్ణపురంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. కార్మికులందరూ సెంటర్ డివైడర్ మధ్య నిల్చుని నిరసన తెలియజేశారు. అలాగే రఫ్ గేటు వద్ద కార్మిక సంఘాల నాయకులు నిలబడి ఆ మార్గం గుండా ఏ ఒక్క కార్మికుడ్ని లోపలకు వెళ్లనివ్వకుండా అడ్డుకొని సమ్మె చేయడానికి కారణాలు తెలియజేయడంతో వారు కూడా పాల్గొని నిరసన తెలియజేశారు. కార్మికులు హాజరుకాకపోవడంతో హెచ్‌పీసీఎల్‌లో కీలకమైన పనులు నిలిచిపోయాయి. షిప్‌యార్డు గేటు వద్ద గుర్తింపు యూనియన్ నాయకులతో పాటు కార్మిక సంఘాల నాయకులు కూడా సమ్మెకు దిగారు. అయితే ఇక్కడ 60 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. కొన్ని విభాగాల్లో పూర్తిగా పనులు నిలిచిపోయాయి. బీపీసీఎల్ వద్ద కూడా సమ్మె విజయవంతంగా జరిగింది. ఈ సమ్మెలో వివిధ కార్మిక సంఘాల నాయకులు భోగవిల్లి నాగభూషణం, అనిల్‌కుమార్, లక్ష్మణమూర్తి, షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ ప్రధానకార్యదర్శి మూర్తి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



సివిలియన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల నిరసన ప్రదర్శన

ఎన్ఎస్‌టీఎల్ గేటు వద్ద నిరసన

గోపాలపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెకు ఎన్ఎస్‌టీఎల్ సివిలియన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సంఘీభావం తెలిపారు. సీయూ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సునీల్, గౌరవ్‌కుమార్ ప్రజాపతి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

టెండర్లు ఖరారై ఆరునెలలు గడిచినా..

ప్రారంభం కాని అభివృద్ధి పనులు

- 87వ వార్డులో రూ.పది కోట్లతో సీసీ కాలువలు నిర్మాణానికి ప్రతిపాదన
- త్వరగా పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ వేడుకోలు

విశాఖపట్నం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో రూ. పది కోట్లతో సీసీ కాలువల నిర్మాణానికి ఐదు పనులకు జీవీఎంసీ అధికారులు టెండర్లు పిలిచారు. టెండర్లు ఖరారై ఆరు నెలలు గడుస్తున్నా. ఇంతవరకూ పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వడ్లపూడి ఏడగుడులు నుంచి అప్పికొండ కాపువీధి వరకు రూ.1.99 కోట్లతో, వడ్లపూడి దోబీఘాట్ నుంచి గణేష్‌నగర్ వరకు రూ.1.97 కోట్లు, వడ్లపూడి ఎన్‌టీఆర్‌నగర్ నుంచి ఎలక్ట్రికల్‌పోల్ వరకు రూ.1.95 కోట్లు, వడ్లపూడి శ్రీనిలయం అపార్ట్‌మెంట్ నుంచి ముస్లింవీధి వరకు రూ.1.92 కోట్లు, వడ్లపూడి ప్రధాన రహదారి నుంచి అప్రోచ్‌రోడ్డులో రూ.197 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. వీటిని గత ఏడాది డిసెంబరు 11న జరిగిన కౌన్సిల్ సమావేశంలో చర్చించి టెండర్లు పిలిచేందుకు ఆమోదం తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులు టెండర్లు పిలవగా, కొందరు కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకున్నారు. అయితే ఏమైందో గానీ ఇంతవరకూ ఆయా పనులను ప్రారంభించలేదు.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వీధుల్లో వర్షం నీరు నిలిచిపోయి, పారిశుధ్య సమస్యగా మారుతోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. తక్షణం పనులు ప్రారంభించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్టు కార్పొరేటర్ బొండా జగన్ వివరించారు.

71వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

శ్రీనగర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 71వ వార్డు కుంచుమాంబ కాలనీలో కార్పొరేటర్ రాజాన రామారావు ఆధ్వర్యంలో బుధవారం సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు ప్రసాదుల శ్రీనివాసరావు, పప్పు రాజారావు, పప్పు శంకరరావు, ప్రతాపరావు తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం'

సిరిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేలు చెల్లించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలోని భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆలపాలన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం పథకం, వీవోఏ, ఆర్‌పీ, స్కూల్ శానిటేషన్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆటో, మోటార్, ముఠా, తోపుడుబండ్లు, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కార్మికవర్గాన్ని బానిసలుగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు సంపదను అప్పగించే విధంగా విధానాలు రూపొందిస్తోందని మండి పడింది. కార్మికులకు నష్టం చేసే విధంగా బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను మార్చివేసి 4 లేబర్‌కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్‌కోడ్స్ అమలైతే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కోల్పోతారన్నారు.ఒక్కరోజు సమ్మె చేసినందుకు 8 రోజులు జీతంలో కోత విధించడం, కార్మిక సంఘాల నాయకులను జైలుకు పంపించడం, కార్మిక సంఘాలను రద్దు చేయడం వంటి దుర్మార్గమైన మార్పులకు పాల్పడిందన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘం నాయకులు ఎన్.కనకారావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, ఏఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ పాల్గొన్నారు.

కొత్తపాలెం పీఏసీఎస్ అధ్యక్షుడిగా బొడ్డేటి విజయ్‌కుమార్



గోపాలపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్)కు ముగ్గురు సభ్యులతో కూడిన నాన్-అఫీషియల్ పీఐసీ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీఏసీఎస్ అధ్యక్షుడిగా బొడ్డేటి విజయ్‌కుమార్, సభ్యులుగా కంపర ఆనందరావు, గొన్నాబత్తుల అప్పలరాజులను నియమించింది. పదేళ్ల నుంచి కొత్తపాలెం పీఏసీఎస్‌కు ఎన్నిక జరగలేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా నాన్ అఫీషియల్ పీఐసీ కమిటీని నియమిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరు నెలాఖరు వరకూ లేదా పీఏసీఎస్‌కు ఎన్నిక జరిగే వరకూ కొనసాగేలా కొత్తకమిటీ నియామకం జరిగింది. తమ నియామకానికి కృషి చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పోతిన తనయుడు రాము మృతి



మల్కాపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పోతిన సన్యాసిరావు రెండో కుమారుడు రాము బుధవారం మల్కాపురంలోని తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. రాము సీపీఐలో సేవలందించారు. మల్కాపురం నుంచి తొలి ఎమ్మెల్యేగా పోతిన సన్యాసిరావు గుర్తింపు పొందారు. ఆయన కుమారులు మాత్రం సాధారణ జీవితమే గడిపారు. ఈ కుటుంబానికి మల్కాపురంలో మంచి పేరుంది. రాము మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

'శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రిని ప్రభుత్వమే నడపాలి'

మల్కాపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రిని ప్రభుత్వమే నడపాలని సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి సత్యాంజనేయ కోరారు. మల్కాపురం సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల కోసం నిర్మించిన ఈ ఆస్పత్రిలో ఇప్పుడు మందులు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీన్ని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, వై.కనకేశ్వరరావు, టి.కామేశ్వరరావు, గోపాల్‌రావు పాల్గొన్నారు.



బుధవారం సాయంత్రం జనసంద్రంగా మారిన కొండ దిగువన తొలిపావంచా ప్రాంతం

కొండంత భక్తితో..

గిరి ప్రదక్షిణకు తరలివచ్చిన జనం



విశాఖపట్నం/సింహాచలం, జూలై 9 (ఆంధ్రజ్యోతి):

సింహాచల వరహా లక్ష్మీనృసింహస్వామి గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు. బుధవారం వేకువజాము నుంచే సింహాచలం తొలిపావంచా వద్ద భక్తి ప్రపత్తులతో స్వామివారి ఎదుట కొబ్బరికాయలు కొట్టి 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేసేందుకు తరలివచ్చారు. చిన్న, పెద్ద అన్న తారతమ్యం లేకుండా అప్పన్న స్వామి నామస్మరణతో అడుగులో అడుగు వేస్తూ ఎంతో ఉత్సాహంగా ప్రదక్షిణలో పాల్గొన్నారు.



జోరుగా.. హుషారుగా నవతరం..



తొలి పావంచా వద్ద స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు



భక్తుల రద్దీని పర్యవేక్షిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి



భక్తి పారవశ్యం...



విశాలాక్షినగర్ వద్ద భక్తుల కాళ్లకు స్ప్రే చేస్తున్న దృశ్యం



ఉత్సాహవంతంగా యువతరం..



తొలి పావంచా వద్ద కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు



గోశాల నుంచి తొలి పావంచా వద్దకు వెళుతున్న భక్తజనం



సొమ్మసిల్లిన యువతికి సపర్యలు..



భక్తుల కాళ్లకు ఆయిల్ మసాజ్ చేస్తున్న గోపాలపట్నం సత్యసాయి సేవా సమితి సభ్యులు



సీతమ్మధారలో ప్రసాదం పంపిణీ చేస్తున్న సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ



సముద్ర స్నానాలు ఆచరిస్తున్న మహిళలు



ఎండొచ్చినా.. వానొచ్చినా ఇబ్బంది లేకుండా..



సీతమ్మధార వద్ద బుధవారం సాయంత్రం...



రాత్రి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తజనం



జాతీయ రహదారిపై రాత్రి స్తంభించిన ట్రాఫిక్

ఐదోసారి గిరి ప్రదక్షిణ చేస్తున్నా..

-చిన్నాపల్లి పార్వతి, దేవరాపల్లి, అనకాపల్లి జిల్లా



మా ఇంటి ఇలవేల్పు, కోరిన కోరికలు తీర్చే స్వామి సింహాద్రి అప్పన్న. సొంతింటి కల నెరవేరితే గిరి ప్రదక్షిణకు వస్తానని ఐదేళ్ల కిందట మొక్కు కున్నా. స్వామివారి ఆశీస్సులతో ఇల్లు కట్టుకున్నాం. ఇల్లు కట్టిన వెంటనే గిరి ప్రదక్షిణకు వచ్చాను. ఇప్పుడు ఐదోసారి గిరి ప్రదక్షిణ చేస్తున్నా.

ఏ మాత్రం ఇబ్బంది అనిపించదు

- సీహెచ్ వీరేంద్ర, తుని, కాకినాడ జిల్లా



సింహాచలేశుడు మహిమాన్వితుడు. స్వామివారి దయ వల్ల నా కష్టాలన్నీ తీరాయి. అనుకున్నది సాధించాను. దీంతో గత ఏడాది గిరి ప్రదక్షిణ చేశా. మళ్లీ ఈసారి చేస్తున్నా. స్వామి చల్లగా చూస్తే వచ్చే ఏడాది కూడా వస్తా. భక్తి భావనతో 32 కిలోమీటర్లు నడిచినా ఏ మాత్రం ఇబ్బంది అనిపించదు.

బంధువులు చెప్పడంతో మొదటిసారి ప్రదక్షిణ చేస్తున్నా..

- ఇప్పిలి నారాయణరావు, చీపురుపల్లి, విజయనగరి జిల్లా



గిరి ప్రదక్షిణ చేసి స్వామి వారిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని బంధువులు చెప్పడంతో తొలిసారి వచ్చా. మొత్తం పదిమంది స్నేహితులం గిరి ప్రదక్షిణ చేస్తున్నాం. స్వామి వారి నామస్మరణతో ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాం. అప్పన్న స్వామి అనుగ్రహం ఉంటే ఏటా వస్తా.

తొలిసారి వచ్చా..

-బి.పైడితల్లి, దత్తిరాజేరు, విజయనగరం జిల్లా



మా ఇంటి చుట్టుపక్కల వారంతా చెప్పడంతో తొలిసారిగా గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్నా. ప్రదక్షిణ పూర్తి చేసే శక్తిని ఆ సింహాచలేశుడే ఇస్తాడనే నమ్మకంతో ముందుకు సాగుతున్నా. ఇంత రద్దీని చూస్తుంటే ఆనందంగానూ, కాస్త భయంగానూ ఉంది.

మా నాన్నమ్మ స్ఫూర్తితో..

-హాసిని, పెందుర్తి



గిరి ప్రదక్షిణ చేయడం వల్ల ఎంతో మంచి జరుగుతుందని మా నాన్నమ్మ చెప్పిన మాటలకు స్ఫూర్తి చెంది తొలిసారి మా అమ్మతో కలిసి ప్రదక్షిణలో పాల్గొంటున్నా. భక్తుల కోరికలు తీర్చే అప్పన్న స్వామి నాకు మంచి భవిష్యత్తును ప్రసాదించాలని వేడుకుంటున్నా.

పదేళ్లుగా ప్రదక్షిణలో పాల్గొంటున్నా..

- ఎం.సునీత, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా



మా గ్రామస్థులతో పాటు మా కుటుంబ సభ్యులందరం సింహాద్రి అప్పన్న స్వామి భక్తులమే. స్వామి వారిని కొలిస్తే కష్టకాలంలో అండగా ఉంటారన్నది మా నమ్మకం. ఏటా గిరి ప్రదక్షిణలో ఉపవాస దీక్షతో పాల్గొంటా. గత పదేళ్లుగా గిరి ప్రదక్షిణ చేస్తున్నా.

గిరి ప్రదక్షిణలో విజయనగరం ఎంపీ కలిశెట్టి

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సింహ'గిరి ప్రదక్షిణ'లో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. భార్య ప్రభానాయుడు, కుమార్తె నిఖిలతో కలిసి బుధవారం మధ్యాహ్నం సింహాచలం తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రదక్షిణను ప్రారంభించారు. భక్తులతో కలిసి 32 కిలోమీటర్ల ప్రదక్షిణ చేపట్టారు. చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తే గిరి ప్రదక్షిణ చేస్తానని మొక్కుకున్నానని, అయితే గత ఏడాది పార్లమెంటు సమావేశాలు ఉన్నందున వీలు పడలేదని, అందుకే ఈ పర్యాయం పాల్గొన్నట్టు ఆయన తెలిపారు.



సతీసమేతంగా గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

చెట్టును ఢీకొన్న ఆటో: మూగ యువతి మృతి

» మరో ముగ్గురు దివ్యాంగులకు స్వల్ప గాయాలు

సబ్బవరం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పినగాడి- కె.కోటపాడు రోడ్డులో గల అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మూగ యువతి మృతి చెందగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం తట్టువలస గ్రామానికి చెందిన సారా శాంతి (22), పరవాడ మండలం దళాయపాలేనికి చెందిన సీహెచ్.నరేంద్ర, విజయనగరానికి చెందిన కె.రాజ్యలక్ష్మి, కె.ధనలక్ష్మి, సబ్బవరం మండలం మొగలిపురానికి చెందిన ఎం.అనంతకుమార్ వీరంతా దివ్యాంగులు (మూగ, చెవిటి). వీరు ఐదుగురు విశాఖలోని మురళీనగర్‌లో గల గ్రోత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నారు. సింహాచలం గిరి ప్రదక్షిణకు అని బుధవారం ఇన్‌స్టిట్యూట్‌లో చెప్పి ఆటోలో బయల్దేరారు. సబ్బవరం మండలం అయ్యన్నపాలెం మీదగా విశాఖకు తాగునీరు వెళుతున్న రైవాడ కాలువలో స్నానాలు చేశారు. తిరిగి గిరి ప్రదక్షిణకు వెళుతుండగా, అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ వద్దకు వచ్చే సరికి రోడ్డు దాటుతున్న పాము కనిపించింది.



మృతి చెందిన శాంతి

దీంతో ఆటో డ్రైవర్ కంగారు పడడంతో ఆటో ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొంది. ఆటోలో ఉన్న సారా శాంతి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కె.ధనలక్ష్మి, ఎం.అనంతకుమార్, సీహెచ్. నరేంద్రలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ జి.రామచంద్రరావు తెలిపారు. కాగా, డ్రైవర్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

ఆన్‌లైన్‌లో వీఎంఆర్డీఏ కల్యాణ మండపాల బుకింగ్ సేవలు

సిరిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : వీఎంఆర్డీఏకు చెందిన అన్ని రకాల కల్యాణ మండపాలు బుకింగ్ విధానం పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ఆన్‌లైన్ బుకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు. బుధవారం సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో కల్యాణ మండపాల ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ వీఎంఆర్డీఏకు చెందిన అన్ని ఫంక్షన్ హాల్స్ ఆన్‌లైన్‌లో ఉంచుతున్నామని, ప్రజలకు అవసరమైన తేదీల్లో ఆన్‌లైన్‌లో చూసుకొని బుక్ చేసుకునే సదుపాయం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

జీవీఎంసీలో కార్మిక చట్టాలను అమలు చేయాలి

» ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పడాల రమణ

విశాఖపట్నం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మహా విశాఖ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పడాల రమణ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కార్మికులతో కలిసి జీవీఎంసీ పరిధిలోని వివిధ జోన్లలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

అనంతరం టీఎస్సార్ రిజర్వాయర్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవులు, ఆరు దఫాలుగా చెల్లింపునకు నోచుకోని ఎరియర్స్, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పెన్షన్, గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. నీటి సరఫరా, యూజీడీ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలను పెంచాలని కోరారు. సభలో యూనియన్ నాయకులు కె.సత్యనారాయణ, గురుమూర్తి కోలా, తదితరులు పాల్గొన్నారు.

మాధవధారలో యువకుడి హత్య

మాధవధార, జులై 9 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 50వవార్డు మాధవధార గ్రామ పండుగలో మంగళవారం అర్ధరాత్రి హత్యోదంతం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో ఎం.లోహిత్ (20) అనే యువకుడిని ప్రత్యర్థులు కత్తితో పొడిచారు. ఇదే సంఘటనలో మరో యువకుడు కూడా గాయపడడంతో ఇద్దరినీ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ లోహిత్ బుధవారం తెల్లవారు జామున 4.40 గంటల సమయంలో మృతి చెందాడు. ఎయిర్‌పోర్ట్ శాంతిభద్రతల విభాగం సీఐ ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పెందుర్తి ప్రాంతం సుజాతనగర్‌కు చెందిన ఎం.లోహిత్ మాధవధార సీతన్నగార్డెన్స్‌లో కొంత కాలం నివాసం ఉన్నాడు. మంగళవారం రాత్రి కుంచుమాంబ జాతరలో పాత స్నేహితులు కలుసుకున్నారు. ఉత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్న వేదిక వెనుకే ఈ స్నేహ బృందం గొడవపడ్డారు. అక్కడ నుంచి లోహిత్ వెళ్లిపోతున్న సమయంలో బృందంలోని ఒకరు లోహిత్ వెంటపడి, మెడ పట్టుకుని కొంత దూరం లాక్కెళ్లాక కత్తితో పొడిచాడు. దాడిలో లోహిత్‌తో పాటు మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన లోహిత్‌పై రౌడీషీట్, దాడి చేసిన యువకుడిపై సస్పెక్ట్ షీట్ ఇదివరకే స్టేషన్ రికార్డుల్లో నమోదై ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌పోర్ట్ సీఐ ఉమామహేశ్వరావు అయిదుగురు యువకుల్ని అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. బుధవారం గిరిప్రదక్షిణ బందోబస్త్ కారణంగా విచారణ కాస్త జాప్యమైంది. మరోవైపు హతుని బంధువులు, కుటుంబికులు న్యాయం కోసం ఎయిర్‌పోర్ట్ స్టేషన్ వద్దే బుధవారం వేచి ఉన్నారు.




మృతుడు లోహిత్ (ఫైల్ ఫొటో)

చోరీ కేసులో దంపతులకు జైలు శిక్ష

పెందుర్తి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): బంగారం చోరీ కేసులో దంపతులకు ఏడాది జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ ఏడో అదనపు మెట్రోపాలిటన్ కోర్టు జడ్జి తీర్పు వెలువరించారని బుధవారం పెందుర్తి నేర విభాగ ఎస్ఐ సూరిబాబు తెలిపారు. కాకినాడకు చెందిన పిన్నింటి గణేశ్(28), పిన్నింటి మాణిక్యేశ్వరి(24)లు బంగారు దుకాణాలను సందర్శించి ఆభరణాలు కొనుగోలు చేసినట్లు నటిస్తూ దుకాణదారులు ఏమరుపాటుగా ఉన్న సమయంలో బంగారు వస్తువులను అపహరిస్తుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో పెందుర్తిలోని రెండు బంగారు దుకాణాల్లో నాలుగు ఉంగరాలు కాజేశారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ సూరిబాబు దర్యాప్తు చేపట్టారు. నిందితులు భార్యాభర్తలుగా గుర్తించి వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ పూర్తి కావడంతో వారికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

శ్రీసంపత్ వినాయగర్ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రాజేశ్వరన్ కన్నుమూత

సిరిపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : సంపత్ వినాయగర్ ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త టీఎస్ రాజేశ్వరన్ (92) బుధవారం ఉదయం పరమపదించారు. శ్రీసంపత్ వినాయగర్ ఆలయ కీర్తిని నలుదిశలా తెలిసేలా కృషి చేసిన రాజేశ్వరన్ మృతిపై ఆధ్యాత్మికవేత్తలు, నగర ప్రముఖులు, ప్రజలు విచారం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఆధ్యాత్మికత భావనను పెంపొందించి తద్వారా సమాజహితమైన కార్యక్రమాలను నిర్వహించడంలో రాజేశ్వరన్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.



టీఎస్ రాజేశ్వరన్ (ఫైల్ ఫొటో)